www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525

Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 348 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Wednesday, April,1 , 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00



## శీతల అష్టమి ఆలయంలో తొక్కిసలాట..

# 8 మంది మహిళలు మృతి..

### చద్దన్నం ప్రసాదం సమర్పణకు ఎగబడిన భక్తులు



**నలంద: బిహార్‌లోని నలందలో విషాద ఘటన జరిగింది. చైత్ర మాసంలో చివరి మంగళవారం కావడంతో మాతా శీతలాష్టమి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఈ సమయంలో తీవ్ర తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 8 మంది చనిపోయారు. నలందలోని మాఘ్రాలో ఉన్న మాతా షీత్లా దేవి ఆలయంలో ఈ దురదృష్ట ఘటన జరిగింది. చనిపోయిన ఎనిమిది మంది మహిళలే కావడం శోచనీయం. ఈ తొక్కిలాట ఘటనలో మరో ఆరుగురు భక్తులు కూడా గాయపడ్డారు.** ఈతొక్కిసలాట కారణంగా ఆలయంలో భక్తులు భయంతో కేకలేశారు. అక్కడ నుంచి బయటపడే ప్రయత్నం చేశారు. చనిపోయిన వాళ్లలో ఇప్పటివరకు ఇద్దరు మహిళలను పోలీసులు గుర్తించారు. బీహార్‌లోని శకుంత్‌కు చెందిన దినేష్ రజక్ భార్య రీటా దేవి (50), మధురాపూర్ నూర్సరాయ్‌కు చెందిన కమలేష్ ప్రసాద్ భార్య రేఖా దేవి (45) చనిపోయిన వాళ్లలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం మోడల్ ఆసుపత్రికి తరలించారు.

## యూసీసీ, లవ్ జిహాద్‌పై

# చట్టం..

### అసోం బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో...





గుహవటి:అసోంలో ఏప్రిల్ 9న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికల మేనిఫెస్టోను బీజేపీ ప్రకటించింది. రాజధాని గుహవటిలో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో సీఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, బీజేపీరాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ సైకియా తదితరులు మేనిఫెస్టో విడుదల చేశారు. సంకల్ప పాత్ర పేరుతో రూపొందిన ఈ మేనిఫెస్టోలో బంగ్లాదేశీయులను రాష్ట్రం నుంచి పంపించడంతోపాటు యూసీసీ చట్టంపై కూడా ప్రజలకు హామీ ఇచ్చింది.

మూడోసారి ఎన్నికైతే అసోం యాక్ట్ 1950 ప్రకారం రాష్ట్రం నుంచి బంగ్లాదేశీయులను తరిమేస్తామని సీఎం హిమంత బిశ్వ శర్మ అన్నారు. 24 గంటల్లోగా జిల్లా అధికారులతో కలిసిబంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చిన వారిని పంపించేస్తామని ప్రకటించారు. ఒక్క అంగుళం భూమిని కూడా అసోం నుంచి వారికి ఇవ్వబోమన్నారు. అసోంలో యూసీసీ (యునిఫాం సివిల్ కోడ్) అమలుచేయడంతోపాటు, లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్‌ను అడ్డుకుంటామని హా మీ ఇచ్చారు. రాబేయే ఐదేళ్లలో బంగ్లాదేశీ వలసదారులైన మియాల మూలాల్ని దెబ్బ తీస్తామని చెప్పారు. మేనిఫెస్టోలోని కీలక అంశాలివి.

## ఆస్పత్రి నుంచి సోనియా డిశ్చార్జ్

**న్యూఢిల్లీ,మార్చి,31:**ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రి నుంచి సోనియా గాంధీ డిశ్చార్జ్ అయ్యారు.



ప్రస్తుతం.. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఈ నెల 24న అస్వస్థత కారణంగా ఆమెను ఆస్పత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. వైద్యులు కొన్ని రోజులపాటు ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచి చికిత్స అందించారు. చికిత్సకు ఆమె శరీరం సానుకూలంగా స్పందించడంతో ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది.సోనియా పూర్తి విశ్రాంతి తీసుకోవాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచించారు. ప్రస్తుతం.. ఆమె ఆరోగ్యం స్థిరంగా ఉందని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఆస్పత్రి వర్గాలు తెలిపా యి. ఈ నేపథ్యంలో ఆమె అభిమానులు, పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాజకీయాల్లోకి జీవన్ రెడ్డి కోడలు..?



**హైదరాబాద్,మార్చి,31:** తెలంగాణ పాలి టిక్స్ క్రమంగా ఊపందుకుంటున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 27 నెలలు గడు స్తోంది. ఈ ప్రభుత్వానికి అధికారం మరో రెండున్నరేళ్లు మిగిలి ఉండగానే రాబోయే ఎన్నికలపై ప్రధాన పార్టీలు దృష్టి సారించా యి. మరోసారి అధికారం తమదేనంటూ రేవంత్ రెడ్డి పదే పదే చెబుతుంటే, మళ్లీ మిమ్మల్ని రానిచ్చేది లేదంటూ విపక్షాలు స్కెచ్చులు వేస్తున్నాయి. అయితే పార్టీల మధ్య పోరు ఇలా ఉంటే వచ్చే ఎన్నికల నాటికి తమ వారసులను బరిలోకి దింపేందుకు నేతలు గ్రౌండ్ వర్క్ పక్కాగా ప్రిపేర్ చేస్తుండటం ఆసక్తిని రేపుతోంది. దీపం ఉండగానే ఇంటిని చక్కబెట్టు కోవాల న్నట్లు అవకాశాలు ఉన్నప్పుడే తమ వారసులకు బెర్త్ లను సెట్ చేసేందుకు సీనియర్ నేతలు స్కెచ్‌లు వేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి విషయంలో ఓ ఆసక్తికర చర్చ తెరమీదకు వచ్చింది.

## ఎల్‌డిఎఫ్‌తో బిజెపి కుమ్మక్కు...

### అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు - కాంగ్రెస్ నేత రాహుల్



తిరువనంతపురం, మార్చి31: కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండోరోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు,కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోం దన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు.



### రోజూ చేయి చాచాల్సిన

# దుస్థితి

### కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,: తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని.. అప్పులో నెట్టుకొస్తోందన్న కాగ్ నివేదికగాపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కీలక పోస్టు పెట్టారు. 'రాష్ట్ర రోజువారీ ఖర్చులకు ఆర్బీఐ దగ్గర చేయి చాచాల్సిన దుస్థితిలోకి తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టేసింది..కాగ్ 2024-25 నివేదిక రాష్ట్ర ఖజానా పరిస్థితిని బట్టబయలు చేసింది. ఏడాదిలో రెండు రోజులు తప్ప మిగిలిన 363 రోజులు రిజర్వ్ బ్యాంకు నుంచి వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సెస్, స్పెషల్ డ్రాయింగ్ ఫెసిలిటీస్, ఓవర్ డ్రాఫ్ట్‌ల పేరుతో చేబదుళ్లు చేసింది.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇలా రూ.1.30 లక్షల కోట్లు తెచ్చి సర్కారును నెట్టుకొచ్చింది. 2025 మార్చి 31 నాటికి సుమారు రూ.6 వేల కోట్లు చెల్లించలేకపోయింది. నెలకు సుమారు రూ.12 వేల కోట్ల సొంత ఆదాయం ఉన్న మన రాష్ట్ర ఖజానాలో రోజువారీ ఖర్చులకు రూ.1.38 కోట్ల బ్యాలెన్స్ కూడా మెయింటేన్ చేయలేని స్థితికి తెలంగాణను తీసుకెళ్లింది.

### కేరళ ఎన్నికలు మీకు అవసరమేమో..?



## మాకు ప్రజా సమస్యలే ముఖ్యం

### - మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,:అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడుపుతున్నారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళనుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృథా చేశారన్నా రని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు,ఒకరోజు ఫైనాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలుసభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృథా చేశారని.. ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమ యాన్ని వృథా చేశారన్నారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు అవసరం ఏమో..? తెల ంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్ రావు ప్రశ్నించారు.




### నేటి నుంచి తెలంగాణలో

## చికెన్ షాపులు బంద్

**హైదరాబాద్,మార్చి,31:** రిటైల్ చికెన్ షాపులకు ఇచ్చే మార్జిన్ పెంచా లని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా నిరసనకు పిలుపునిచ్చింది రాష్ట్రచికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్. దీనిలో భాగంగా రేపట్నుం చి(బుధవారం, ఏప్రిల్ 1వ తేదీ) రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాపులను బంద్ చేస్తున్నట్లు వెల్లడించింది. పౌల్ట్రీ కంపెనీలు తమకు ఇచ్చే లాభం (మార్జిన్) తగ్గించడంతో వ్యాపారులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొం టున్నారని, ఈ మార్జిన్‌ను పెంచాలని డిమాండ్ చేస్తోంది చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్.గతంలో ఫౌల్ట్రి వాళ్ళు రిటైల్ షాపులకు కేజీకి 26రూపాయలు మార్జిన్ ఇచ్చే వారని, గత 20 ఏళ్ళుగా 26 రూపాయలే మార్జిన్ ఉందని,కానీ ఇటీవల మార్జిన్‌ను16 రూపాయలకు తగ్గించా రని,ప్రస్తుతం కేజీ చికెన్‌కు మార్జిన్ 30 రూపాయలు చేయాలని డిమాండ్ చేస్తుంది. అసోసియేషన్ నాయకుల చెబుతున్న దాని ప్రకారం, ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభం చాలా తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారిందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో వ్యాపారులు జీవనోపాధి కొనసాగించడం సవాల్‌గా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. మార్జిన్‌ను తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తూ, తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు నిరసన కొనసాగిస్తామని వారు స్పష్టంచేశారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపులు బంద్ పాటించనున్నట్లు ప్రకటించారు.

## కౌశిక్ రెడ్డికి సిఐడి నోటీసులు



కరీంనగర్, మార్చి 31: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు ఇచ్చింది. కౌశిక్ రెడ్డితో పాటు మరో 20 మందికి సీఐడీ అధికారులు నోటీసులు అందజేశారు. ఏప్రిల్ 4న హైదరాబాద్‌లో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. జనవరి 29న సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా హుజురాబాద్‌లో కౌశిక్ రెడ్డి హంగామా చేసిన విషయం తెలిసిందే.

## నిద్రిస్తున్న పసికందును లాక్కెళ్లిన చిరుత

జల్‌గావ్: మహారాష్ట్రలో విషాద ఘటన చోటుచేసుకొంది. తల్లి పక్కన నిద్రిస్తున్న రెండు నెలల పసికందును.. చిరుతపులి లాక్కెళ్లింది. జల్‌గావ్ జిల్లాలోని మమల్దే గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండు నెలల ఆడ శిశువు తన తల్లితో కలిసి ఆరుబయట నిద్ర పోయింది. కుటుంబసభ్యులు తెల్లవారుజామున చూసేసరికి.. ఆచిన్నారి కన్పించలేదు. దీంతో భయాందోళనకు గురైనవారు..

## ఎన్నికల నియమావళి ఉల్లంఘన టీవీకే చీఫ్ విజయ్

### - కేసు నమోదు



**చెన్నై,మార్చి,31:**తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ చీఫ్ విజయ్‌కు ఎన్నికల సంఘం షాకిచ్చింది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు విజయ్‌పై ఈసీ కేసు నమోదు చేసింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించినందుకు పెరావల్లూర్ పోలీస్ స్టేషన్‌లో విజయ్‌పై కేసు నమోదైంది. ఒక పబ్లిక్ మీటింగ్ సందర్భంగా రూల్స్ అతిక్రమిం చినందుకుగాను, ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజయ్‌పై కేసు రిజిష్టర్ చేసినట్లు తెలుస్తోంది. తమిళనాడులో ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.దీంతో రాష్ట్రమంతా ఎన్నికల వేడి మొదలైంది. ఈ నేపథ్యంలో టీవీకే చీఫ్ విజయ్ రాష్ట్రమంతా పర్యటిస్తున్నారు. ఇటీవల ఒక బహిరంగ సభ సందర్భంగా నిబంధనల్ని ఉల్లంఘించినట్లు ఈసీ ఆరోపించింది. అధికారుల అనుమతి లేకుండా సభలో ఏకంగా 30 లౌడ్ స్పీకర్లు ఉపయోగించాడని, అలాగే 5,000 మందికి మించి ప్రజలు సభకు హాజరయ్యారని, దీనివల్ల ప్రజలకు అసౌకర్యం కలిగించారని ఆరోపిస్తూ ఈసీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## మెగా హెల్త్ క్యాంపు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



ప్రజా దర్బార్ /తిరుమలగిరి మార్చి 31 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక హెల్త్ మిషన్ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరిలో మెగా హెల్త్ క్యాంపును మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంపుకు సూర్యాపేట గవర్నమెంట్ మెడికల్ కాలేజీ నుంచి స్పెషలిస్ట్ డాక్టర్లు విచ్చేసినారు. ఈ హెల్త్ క్యాంపులో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వందన, వైద్య సిబ్బంది మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ ఏ మోజు గోవిందమ్మ రవీందర్ కౌన్సిలర్స్ పనికర లక్ష్మీ యాదగిరి, జక్కుల రమేష్, కారుపోతుల సోమలక్ష్మీ నరేష్, బత్తుల శకుంతల, కందుకూరి గీతా బాబు, సంకేపల్లి జ్యోతి నరోత్తం రెడ్డి, పత్తేపురం త్రిశూల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత కోసం నిఘా నేత్రాలు ఏర్పాటు



నాగారం, ప్రజాదర్బార్ :(మార్చి 31)ప్రజల భద్రత కోసం నిఘా నేత్రాలను ఏర్పాటు చేసినట్లు నాగారం ఎస్ఐ ఎస్.చిరంజీవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఫణిగిరి క్రాస్ రోడ్డు వద్ద ఫణిగిరి గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి,ఈటూర్ గ్రామ సర్పంచ్ వంగూరి దామోదర్ ల సహకారంతో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిఘా నేత్రాల పర్యవేక్షణలో ఉన్న ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు చేయడానికి భయపడతారని అన్నారు. ఒక్క నిఘానేత్రం వందమంది పోలీసులతో సమానమని అన్నారు.నేరాల నియంత్రణ, దొంగత నాలు,అక్రమ రవాణాను గుర్తించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రజల భద్రత రవాణా భద్రత దృష్ట్యా నిఘా నేత్రాల ఏర్పాటు తప్పని సరి అని అన్నారు. ప్రజా ప్రతినిధులు సమాజంలో అసాంఘిక కార్యకలాపాల నివారణకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, కసిరెడ్డి రాంరెడ్డి, లక్ష్మికాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనంపై సర్పంచ్ ఆకస్మిక తనిఖీ

ముత్తారం,మార్చి31(ప్రజాదర్బార్) ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామ సర్పంచ్ సుధటి రవీందర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యత,రుచిపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే వంటలో ఉపయోగిస్తున్న సామాగ్రి,నిల్వ విధానం,పరిశుభ్రత తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు.వంటశాలలో పరిశుభ్రత పాటించాలని,విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత మెరుగ్గా అమలు చేయాలని సర్పంచ్ పేర్కొన్నారు.కా ర్యక్రమంలో ఉపసర్పంచ్ అమ్ము రజిత,వార్డ్ మెంబర్లు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ కురువ నాగన్న,

అయిజ మార్చి 31( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఏక్లాస్‌పురం గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. ఎన్నికల సమయంలో గ్రామాభివృద్ధిపై ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్ కురువ నాగన్న నేడు సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి విడుదలైన నిధులతో గ్రామంలోని లక్ష్మన్న ఇంటి నుండి కురువ మత్తయ్య ఇంటి వరకు నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. సర్పంచ్ నాగన్న మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ పాలనలో మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు .ముఖ్యంగా వీధిలైట్లు, సిసి డ్రైనేజీలు, రోడ్లుమరియు తాగునీటి సమస్యలు తలెత్త కుండా చర్యలు తీసుకుంటున్నామని, ఏక్లాస్‌పురం గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శవంతమైన అభివృద్ధి దిశగా నడిపిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## దక్షిణ కాశీలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రత్యేక పూజలు

రామారెడ్డి, మార్చి 31: ( ప్రజాదర్బార్ ) : తెలంగాణలో భక్తుల హృదయా ల్లో ముఖ్యస్థానం వేయబడిన రామారెడ్డి మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కాలభైరవ స్వామి ఆల యంలో ఎమా జీల్లారె శాసనసభ్యుడు జాజాల సురెందర్ భక్తిభావంతో దర్శనం చేశారు.ఈ ఆల యంలో అద్భుత శక్తులకు, భక్తులకు ఇచ్చే ఆశీస్సులకు సమూహ గ్రామాల్లో ప్రత్యేక గొప్ప పేరు మండ లంలోని గ్రామస్తులు ఈ ఆలయాన్ని భైరవుడు రక్షకుడిగా భావిస్తూ, ప్రతి సందర్భంలో ఇక్కడికి వచ్చి పూజలు చేస్తూ శాంతిని పొందుతు న్నారు. మంగళవారం ఉదయం ఆలయానికి చేరు కున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురెందర్ స్వామి వారిని దర్శించుకున్న తర్వాత, ప్రత్యేక అభిషేకం, పూజ లు నిర్వహించారు. దీవెనలతో కూడిన అభిషేకం లో స్వామివారికి పాలు, తేనె, పెరుగు, తులసి ఆకులు అర్పించి, పండితులు మంత్రోచ్చార ణలతో పూజలు చేశారు. అనంతరం మూడు ప్రదక్షిణలు చేసి, స్వామి ఆశీస్సులు కోరారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ పూజారులు, సిబ్బంది ఘనంగా నిర్వహిం చారు.చివరిగా ఆలయ సిబ్బం ది మేమోంటాలు, తీర్థప్రసాదాలు అందజేసి, భక్తి భావాన్ని మరింత పెంచారు. మండల కమిటీ అధ్యక్షుడలు, గ్రామ పంచాయతీ మాజీ సర్పంచు లు కార్యకర్తలు తదితరులు దగ్గర ఉండి, కార్యక్రమానికి సహక రించారు.గ్రామస్తులు ఈ అవకాశా న్ని పొంది



సంతోషిస్తూ,మాజీ ఎమ్మెల్యే చేతితో ప్రసాదం తీసుకున్నారు.ఈ ఆలయం మండలంలో ని రైతులు, పేదలకు మాత్రమే కాక, ప్రాంతీయ రాజకీయ నాయకులకు ప్రేరణాధారం అని స్థానికు లు చెబుతున్నారు.జాజాల సురెందర్ ఈ సంద ర్భంగా మాట్లాడుతూ, కాలభైరవ స్వామి ఆశీస్సులతోనే మన మండలం, జిల్లా అభివృద్ధి సాధిస్తుం దన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామీణ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాను అని తెలిపారు. ఈ పూజలు మండలంలో భక్తి సాంస్కృతిక వాతా వరణాన్ని మరింత ఉధృతం చేశాయి.భవిష్యత్తు లో ఇలాంటి కార్యక్రమాలు జరగా లని గ్రామస్తులు కోరుకుంటున్నారు.ఈ ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, ప్రజాప్రతి నిధులు, స్థానిక గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## షీ టీమ్స్, సైబర్ నేరాలపై పై అవగాహన

హుజూర్ నగర్ పరిది సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు, కోదాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి గారి ఆధ్వర్యంలో కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ ఎస్ ఐ మల్లేష్ గారు పట్టణంలో గల చైతన్య హై స్కూల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మల్లేష్ గారు మాట్లాడుతూ జిల్లా ఎస్పి గారి అధ్వర్యంలో మహిళ రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని, విద్యార్థులు సమస్యలు ఉంటే అధ్యాపకుల దృష్టికి, అధికారుల దృష్టి తేవాలని, మానసిక ధైర్యం కలిగి ఉండాలని, అనుకూల, ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు. తల్లిదండ్రుల కోరికలను, కళలను నెరవేర్చాల్సి బాధ్యత మనపై ఉన్నది అని గుర్తు చేశారు. ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురు కావద్దు, వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, ఌపీ కార్డ్ వివరాలు, ఌా వివరాలు ఇతరులకు తెలపవద్దు. ఇతరులు ఆశ చూపితే వారి ఆకర్షితులు కావద్దు అని తెలిపినారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కొరినారు. మహిళల, విద్యార్థులు రక్షణ చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వత్తిడిని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలి, లక్ష్యం కోసం కృషి చేయాలని తెలిపినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని




అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఈ కార్యక్రమం నందు చైతన్య హై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రతాప్ రెడ్డి గారు,కల్చరల్ ఇంచార్జి ఉపాధ్యాయుడు శరత్ కుమార్ , షి టీమ్ హెడ్ కానిస్టేబుల్ కవిత గారు, కానిస్టేబుల్ నాగేంద్ర బాబు, మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు 'మహాలక్ష్మి' పథకం భరోసా:జిల్లా కలెక్టర్ రాజర్షి షా..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి31: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన 'మహాలక్ష్మి' పథకం మహిళల ఆర్థికాభివృద్ధికి, సాధికారతకు పెద్దపీట వేస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీలలో భాగంగా మహిళలకు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ఒక విప్లవాత్మక నిర్ణయమని కొనియాడారు. ఈ పథకం ప్రారంభం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని, తద్వారా వారు సుమారు 10,000 కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్నారని వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లాలో ఈ పథకం కింద సుమారు 2.55 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నరని, ఛార్జీల రూపంలో ఆదిలాబాద్ డిపో 106 కోట్లు, ఉట్నూరు డిపో 28 కోట్ల రూపాయలకు పైగా ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, త్వరలోనే ప్రతి ఎస్.హెచ్.జి మహిళకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని ప్రకటించారు. క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని, పి.హెచ్.సి కేంద్రాల ద్వారా ఈ పైలట్ ప్రాజెక్టును మొదలుపెడతామని తెలిపారు. అలాగే, మహిళలు బస్సుల్లో ప్రయాణించడమే కాకుండా, స్వయంగా బస్సులను నడిపేలా జిల్లా సమాఖ్యకు ఆర్టీసీ బస్సులను కేటాయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వెల్లడించారు. పథకం ద్వారా ఆదా అయిన సొమ్మును మహిళలు తమ కుటుంబ అవసరాలకు, పిల్లల చదువులకు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మహిళ, ట్రాన్స్ జెండర్ ప్రయాణికులను, ఉద్యోగులను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మెప్మా పిడి రాజు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎంలు శ్రీహర్ష, రామయ్య, డిఎం ప్రతిమ, పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్టీసీ, ఇతర శాఖల మహిళ ఉద్యోగులు, మహిళా ప్రయాణికులు, ట్రాన్స్ జెండర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం విజయోత్సవ -- అభినందన సభ

మధిర మార్చి 31 ప్రజా దర్బార్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలి ఆధ్వర్యంలో అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఈరోజు మధిర డిపోలో అభినందన సభ నిర్వహించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ద్వారా లి290 కోట్లకులి పైగా ఉచిత ప్రయాణాలు జరిగి, మహిళలు సుమారు లి?10,000 కోట్లలి ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లిమధిర మున్సిపాలిటీ చైర్పర్సన్ సామినేని సుజాత, కోన ధని కుమార్, 10వ వార్డ్ కౌన్సిలర్ బోడెపుడి రేవతి, మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్‌లి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమనూరి వంశీకృష్ణ, టి.వి. రెడ్డి తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ లిమహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. అలాగే ఈ పథకం ద్వారా మహిళలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, సామాజికంగా మరియు ఆర్థికంగా వారికి బలాన్ని అందిస్తోందని తెలిపారు. అనంతరం



ప్రతిరోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఐదుగురు మహిళలను శాలువాలతో సన్మానించి బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు, (ా)ఆర్పీలు , టౌన్ మిషన్ కోఆర్డినేటర్ (మెప్మా) మరియు మధిర డిపో సిబ్బంది, మహిళా ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి- వెల్దండ గ్రామ సర్పంచ్




వెల్దండ మర్చి 31 (ప్రజాదర్బార్ ):గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తెలిపారు.మంగళవారం మం డల కేంద్రంలోని 7వ వార్డు ముదిరాజ్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు.అంతకు ముందు గ్రామంలోని 9 వార్డులో కొత్త బోరు మోటారును బిగించి ప్రారం భించారు సర్పంచ్ . మాట్లాడుతూ ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో వెల్దండ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్సు మోని శ్రీనివాస్,పంచాయితీ కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు మంజుల శ్రీను, కవిత రమేష్ పిల్లి దేవేందర్,ఎస్ శేఖర్, మాసుల బాలరాజు,జంగిలి ఆనంద్,నాయకులు కొయ్యల పుల్లయ్య క్యాసరపు మల్లేష్ శ్రీనివాస్, రామకృష్ణ శ్రీనివాస్ వెంకటయ్య,సురేష్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టు లను భర్తీ చేయాలి



జగిత్యాల,మార్చి31,(ప్రజాదర్భార్)రిజర్వేషన్ అభ్యర్థులు లేక ఖాళీగా ఉన్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను క్యారీ ఫార్వర్డ్ చేయకుండా వెంటనే భర్తీ చేయాలని పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ స్కూల్ అసిస్టెంట్ (సోషల్ ) గవర్నమెంట్ హై స్కూల్ కాజీపూర్ జగిత్యాల ఉద్యోగ విరమణ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని వారు కోరారు అనంతరం మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ సేవల ను కొనియాడారు లతీఫ్ ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ ఆఫీజ్ మాజీ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రహీం జమైతే ఇస్లామీ హిందూ జగిత్యాల జిల్ల అధ్యక్షులు షోయబ్ ఉల్లాక్ పాహిమ్ ఉపాధ్యాయలు శ్రీనివాస్ ఖతిబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా సాగిన రథోత్సవం



బెజ్జంకి,మార్చి 31(ప్రజాదర్బార్): మండలంలోని దాచారం గ్రామంలోని సీత రామస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం తెల్లవారుజామున రథోత్సవం కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది.ఆలయ దేవత మూర్తులను వేద పండితుల వేదాలు,భక్తుల భజనల మధ్య రథంపై చేర్చారు.రథాన్నిపూల మాలలు,విద్యుత్ దీపాలతో అందంగా అలకరించారు.గ్రామంలోని పుర వీదుల గుండా రథోత్సవం సాగింది.రథోత్సవం సాగినంత సేపు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తుల భజనలతో మర్మోగింది.రథోత్సవం అనంతరం సీతా రామస్వామి ఆలయంలో పూర్ణహుతి హోమం నిర్వహించారు. ఆనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ రథోత్సవం సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని గ్రామ సర్పంచ్ భైర మానస-రాజేందర్ తెలి పారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు, గ్రామస్థులు,పరిసర గ్రామాల ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ కురువ నాగన్న

అయిజ మార్చి 31( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఏక్లాస్‌పురం గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. ఎన్నికల సమయంలో గ్రామాభివృద్ధిపై ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్ కురువ నాగన్న నేడు సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి విడుదలైన నిధులతో గ్రామంలోని లక్ష్మన్న ఇంటి నుండి కురువ మత్తయ్య ఇంటి వరకు నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగన్న మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ పాలనలో మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వీధిలైట్లు, సిసి డ్రైనేజీలు, రోడ్లు మరియు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఏక్లాస్‌పురం గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శవంతమైన అభివృద్ధి దిశగా నడిపిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సింహ వాహనంపై ఊరేగిన లక్ష్మీ నరసింహస్వామి



బెజ్జంకి,మార్చి 31(ప్రజాదర్బార్) సింహ వాహనంపై లక్ష్మీ నరసింహ స్వామిని ఊరేగించారు.మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం లక్ష్మీ నరసింహస్వామి వారు సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పండితుల వేద మంత్రాల మధ్య అశ్వ వాహనంపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల్లో గుండా ఊరేగించారు.ఈ ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అకాల వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న



బెజ్జంకి,మార్చి 31(ప్రజాదర్బార్): అకాల వర్షంతో మొక్కజొన్న పంట నేలకొరిగింది.మండలంలోని ఎల్లంపల్లికి చెందిన ఎలా రాజేందర్ 5 ఎకరాల మొక్కజొన్న పంటలో సుమారు 2 ఎకరాల మొక్కజొన్న పంట సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి దెబ్బతిందని రైతు ఎలా రాజేందర్ తెలిపారు.మొక్కజొన్న పంట కంకి పాల దశలోనే ఉందని సుమారు 20 రోజుల్లో పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షంతో 2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి చేశాడు.

## సిద్ధార్థ విద్యార్థులకు టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ లో బంగారు పతకం




ప్రజాదర్బార్, కరీంనగర్ :మంకమ్మతోటలోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ నందు రాష్ట్ర స్థాయిలో 6వ తరగతి చదువుతున్న ఎస్ . ధనుష్ 3వ స్థానంలో, 8వ తరగతి చదువుతున్న వి. ఆప్తి 4వ స్థానంలో, 9వ తరగతి చదువుతున్న జి.సాత్విక 5వ స్థానంలో ఉత్తీర్ణత సాధించి బంగారు పతకము,ప్రశంసా పత్రాన్ని గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, మారుతున్న సమాజంలో ప్రతి విద్యార్థి ఇలాంటి పోటీపరీక్షలను తట్టుకుంటూ గొప్ప విజయాలను సాధించాలని విద్యార్థులనుద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి,డైరెక్టర్ స్వప్న శ్రీపాల్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

## ఏప్రిల్ 3న విధిగా గ్రామసభలు నిర్వహించాలి



మంగపేట,మార్చి 31 (ప్రజాదర్బార్): ఏప్రిల్ 3న మంగపేట మండలంలోని 25 గ్రామపంచాయతీలలో విధిగా గ్రామసభలు నిర్వహించాలని స్థానిక ఎంపీడీవో బి.భద్రు పంచాయితీ స్పెషల్ ఆఫీసర్లకు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం మంగపేట ఎంపీడీవో కార్యాలయం సమావేశం హాల్లో గ్రామపంచాయతీ గ్రామసభల నిర్వహణ గురించి ప్రత్యేక సమావేశం జరగగా ఎంపీడీవో భద్రు హాజరై గ్రామసభల గురించి అవగాహన కల్పించారు. గ్రామాలలో వేసవి కాలం కావడం వలన తాగునీటి సౌకర్యంతో పాటు కనీస సౌకర్యాలు ప్రజలకు కల్పించుటకు ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రభుత్వం విధించిన నిబంధనలు పాటిస్తూ ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని, గ్రామ సభలలో వివిధ శాఖల పనితీరును చక్కదిద్దుకోవాలని ఎంపీడీవో భద్రు పలు సూచనలు ఇచ్చారు. నిబంధనల ప్రకారం గ్రామసభలు నిర్వహించకుండావ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పు అని గ్రామ స్పెషల్ ఆఫీసర్లకు పంచాయతీ కార్యదర్శులకు హెచ్చరికలు జారీ చేశారు.

# పంకెనలో పారిశుధ్యం పై పట్టింపు కరువు నెలలుగా పూడిక తీయని పారిశుధ్య సిబ్బంది

**- ఆందోళన చెందుతున్న కాలనీ వాసులు- దళిత కాలనీ పై నిర్లక్ష్యం ఎందుకు?- త్వరలో కలెక్టర్, అధికారులకు పిర్యాదు చేస్తామన్న కాలనీ వాసులు-రెండు రోజుల్లో పరిష్కారం చేస్తామని తెలిపిన ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు**





(పలిమెల మార్చి 31 ప్రజాదర్బార్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల మండలం పంకెన గ్రామంలో ఏడవ,ఎనిమిదవ వార్డులలో చెత్త,పేరుకుపోయి నాలీలు పూడిన కూడా వాటిని కొన్ని నెలలుగా తీయడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు వార్డ్ సభ్యులకు చెప్పిన, వార్డ్ సభ్యులు జీపీ సిబ్బందికి(పారిశుధ్య సిబ్బందికి) చెప్పిన చేయలేదని ఏడవ, ఎనిమిదవ వార్డ్ సభ్యులు దస్తగిరి, వసంత తెలిపారు.ఉపసర్పంచ్ మేకల రాజక్క, వార్డ్ సభ్యులు తిరుపతి, సంతోష్, కాంతక్క కాలనీ సందర్శించిన సమయంలో కాలనీ వాసుల మాట్లాడుతూ మా కాలనీలో కొన్ని నెలలుగా చెత్త, మట్టి సైడ్ కాలువలో పేరుకు పోయి పూడిందని అయినా ఇంత వరకు గ్రామ పారిశుధ్య సిబ్బంది తొలగించడం లేదన్నారు. పలు మార్లు గ్రామ పాలక వర్గంకు తెలిపిన తెలిపిన ఫలితం లేదన్నారు. కాలనీ లో దుర్వాసన వస్తుందని, రోగాలు వచ్చే ప్రమాదం ఉందని,ఈ సమస్యను పరిష్కారం చేయకపోతే కలెక్టర్, సంబంధిత అధికారులను కలుస్తామని అన్నారు.ఇప్పటికైనా గ్రామ సర్పంచ్, వార్డ్ సభ్యులు, కార్యదర్శి,అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మేకల రాజక్క మాట్లాడుతూ కొంత కాలంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ మరమ్మతులో ఉన్నందన, పారిశు



ధ్య కార్మికులు కొంత నిర్లక్ష్యం చేయడం వలన ఈ విధంగా జరిగిందని, ఈ సమస్యను ట్రాక్టర్ అందుబాటులోకి వచ్చినందున రెండు రోజుల్లో పారిశుధ్య కార్మికులతో పూడిన నాళీని తీపిస్తామని కాలనీ వాసులకు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ లో ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్ తో పాటు మహిళలు, పురుషులు, యువకులు గుమిగూడారు.

# కేజీబీవీల్లో జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్:జీసీడీఓ కవిత

పెద్దపల్లి,మార్చి31(ప్రజాదర్బార్): ?పెద్దపల్లి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినులను జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేసే దిశగా ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాలను ప్రారంభించినట్లు జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి కవిత ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు.గ్రామీణ ప్రాంత బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో ప్రత్యేక కోచింగ్ ప్రారంభిస్తున్నామని,కేజీబీవీ జూలపల్లి లో,వైద్య రంగంలో రాణించాలనుకునే విద్యార్థినుల కోసం (నీట్) కోచింగ్,కేజీబీవీ రామగుండం లో ఇంజనీరింగ్ రంగం పై ఆసక్తి ఉన్న వారి కోసం (జేఈఈ) కోచింగ్,?కేజీబీవీ సుల్తానాబాద్ లో,న్యాయ రంగంలో స్థిరపడాలనుకునే విద్యార్థినుల కోసం (క్లాట్) కోచింగ్,నిపుణులైన అధ్యాపకుల పర్యవేక్షణలో,పక్కా ప్రణాళికతో కూడిన బోధన అందిస్తున్నామని,విద్యార్థినులకు అవసరమైన స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడంతో పాటు,వారిలోని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు క్రమం తప్పకుండా మాక్ టెస్టులు



నిర్వహిస్తున్నట్లు వివరించారు.గ్రామీణ ప్రాంతాల బాలికలకు పట్టణ విద్యార్థులతో సమానంగా అవకాశాలు కల్పించి,మెడికల్,ఇంజనీరింగ్, లా వంటి ప్రతిష్టాత్మక రంగాలలో వారు ప్రవేశాలు పొందేలా చేయడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమని,విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని జీసీడీఓ కవిత ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కొలన్‌హన్మంత్ రెడ్డి

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,31,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. మంగళవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. నిజాంపేట్, రాజీవ్ గృహ కల్ప వాసులు విజయ ఏనుగుల కి రూ. 19,000/-బాచుపల్లి వాసులు, వాసుదేవ రెడ్డి పోలీస్ కి రూ. 60,000/- , రాజేశ్వర్ రెడ్డి అడ్డు కి రూ. 60,000/- , పోచారం కీర్తి కి రూ. 44,500/- సూరారం వాసులు యలం వినోదా కి రూ. 60,000/- ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంచందర్, నర్సింహా గౌడ్, కొలన్ జీవం రెడ్డి, సీత రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బల్ రెడ్డి, లక్ష్మణ్, పోచారం ప్రభాకర్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షం అన్నదాతకు అపార నష్టం. దండేపల్లి మండలంలో దెబ్బతిన్న పంటలు



దండేపల్లి, మార్చి 31(ప్రజా దర్బార్) : దండేపల్లి మండలంలో మంగళవారం కురిసిన అకాల వర్షం రైతులకు కన్నీటిని మిగిల్చింది. ఈ అకాల వర్షం సాగులో ఉన్న పంటలపై తీవ్ర ప్రభావం చూపింది. ప్రధానంగా మొక్కజొన్న, మామిడి తోటలు దెబ్బతినడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.?మండలంలోని పలు గ్రామాల్లో బలమైన గాలులతో కూడిన వర్షం పడటంతో చేతికొచ్చిన మొక్కజొన్న పంట



నేలకొరిగింది. గాలి వేగానికి మొక్కలు విరిగిపోవడంతో దిగుబడి భారీగా తగ్గే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటు మామిడి తోటల్లో పిందెలు, కాయలు రాలిపోవడంతో తోటల యజమానులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు. వర్షం ధాటికి నష్టపోయిన పంట వివరాలను మండల వ్యవసాయాధికారి గొర్ల అంజీత్ కుమార్ అధ్వర్యంలో వ్యవసాయ శాఖ సిబ్బంది అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు తెలిపారు.

## అట్రాసిటి చట్టం పై అవగాహన.



దండేపల్లి, మార్చి 31(ప్రజా దర్బార్) : దండేపల్లి మండలం మాకుల పేట గ్రామంలో మంగళవారం అట్రాసిటి చట్టం పై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి బచ్చుల అంజన్న మాట్లాడుతూ పౌర హక్కులు, అట్రాసిటీ చట్టం గురించి వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిసిమెలసి ఉండాలని కోరారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయవద్దని, విద్య పట్ల కూడా పిల్లలను పాఠశాలలకు పంపి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయసలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడకుంటి శంకరయ్య, జిపిఓ స్వామి, ఎడ్ కానిస్టేబుల్ సత్తయ్య, గ్రామ కార్యదర్శి మహేందర్ పాల్గొన్నారు.

## నాచారం లో బాక్స్ డ్రైన్ నిర్మించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి వినతి



నాచారం, మార్చి 31(ప్రజాదర్బార్) నాచారం డివిజన్ భవాని నగర్ లో బాక్స్ డ్రైన్ నిర్మించాలని కాలనీ వాసులు మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలసి వినతిపత్రాన్ని అందజేశారు. వర్షాకాలంలో తార్నాక మరియు వి ఎస్ టి కాలనీ స్నేహపురి కాలనీలోని వరద నీరు భవాని నగర్ లో వచ్చి ఇళ్లలోకి చేరుతుందని దీంతో నాచారం భవానీ నగర్ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. హనుమాన్ టెంపుల్ నుండి పెద్దనాల వరకు బాక్స్ డ్రైన్ నిర్మించాలని భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. తప్పకుండా బాక్స్ డ్రైన్ కొరకు నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, మరియు రాయుడు మధుసూదన్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవం



జిన్నారం, మార్చి 31,(ప్రజాదర్బార్): జిన్నారం మున్సిపల్ పరిధిలోని మంగంపేట గ్రామంలో శ్రీ రామచంద్రస్వామి రథోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. మీరతోత్సవంలో గ్రామం నిండా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. సందర్భంగా గ్రామ వీధుల గుండా స్వామి వారి రథాన్ని ఊరేగించగా భక్తులు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. భజనలు మంగళ వాయిద్యాలతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు హాజరై స్వామివారిని దర్శించుకుని రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, జిన్నారం వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, సీఐ రమణారెడ్డి, నాయకులు ఆదర్శ రెడ్డి,చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం గౌడ్, కౌన్సిలర్లు మానస రఘు, ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, రామకృష్ణ ,నాగరాజు, మహేష్ యాదవ్, స్థానిక నాయకులు నరేందర్, నక్క నాగరాజు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఉన్నతాధికారులకు ఎక్స్ ద్వారా ఫిర్యాదు

అలంపూర్ నియోజకవర్గం మార్చి 31 ప్రజా దర్బార్: మండల కేంద్రమైన రాజోలి శివారులోనున్న తుంగభద్ర నది నుండి నిత్యం ..చీకటి పడగానే అధికారుల కళ్ళుగప్పి ,ప్రజాప్రతినిధుల అండదండలతో విచ్చలవిడిగా నది నుండి అక్రమంగా ఇసుకను తోడేస్తూ.. జిల్లా కేంద్రంలోని మండలాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామానికి చెందిన మద్దూరు గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు , జిల్లా కలెక్టర్కు ,డీజీపీ ,ఎస్పీ గార్లకు ఎక్స్ వేదికగా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. “రాష్ట్రంలో ఎక్కడ ఇసుక మాఫియా జరిగితే.. ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేయడం జరిగింది”. మండల కేంద్రమైన రాజోలిలో విచ్చలవిడిగా ఇసుక మాఫియా కొనసాగుతుంది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మించుకునే వారికి ఇసుక కొరత ఉంది .చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి, ఉన్నతాధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# జిల్లా లో 20% ప్రమాదాల మరణాలను తగ్గించడమే లక్ష్యం..

## అరైవ్ అలైవ్ లో భాగంగా సూచిక బోర్డులు..

పజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి31: జిల్లాలో గణనీయంగా ప్రమాదాల సంఖ్యను తగ్గించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం నూతన విధానాలతో ప్రజలలోకి వెళ్తూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తుందనీ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. అందులో భాగంగానే మంగళవారం ఆదిలాబాద్ పట్టణం నుండి మహారాష్ట్ర కిన్వర్ట్ కి వెళ్లే రహదారిపై రాంపూర్ రోడ్డు ప్రారంభం నుండి మహారాష్ట్ర సరిహద్దు వరకు 40 సూచిక బోర్డులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే తాంసి మండలం పొన్నారి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను ఆయన గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఆదిలాబాద్ నుండి మహారాష్ట్రకు వెళ్లే ప్రధాన రహదారులలో ఒకటైన ఈ జాతీయ రహదారి పై సూచిక బోర్డులను ఏర్పాటు చేసి, గణనీయంగా ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు వ్యవస్థ కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే కల్వట్ల వద్ద, క్రాసింగ్ వద్ద, బ్రిడ్జిల వద్ద, గ్రామాల వద్ద, ప్రమాదకర మూల మలుపుల వద్ద వాహనదారులకు అర్థమయ్యేలా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలలో మరణాలను 20% తగ్గించడమే లక్ష్యం అని, ప్రతి గ్రామంలో ప్రతి వాహనదారునికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, చైతన్య పరుస్తుందన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని,




రాంగ్ సైడ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ లాంటివి చేయవద్దని తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించడం ద్వారా ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉన్నందున వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం సమయాలలో అన్ని రహదారులపై పోలీసు సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టేందుకు తమ వంతు పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కే ఫణి ధర్, ఎస్సై తాంసి ఎస్ జీవన్ రెడ్డి, పున్నారి గ్రామ సర్పంచ్ భూమన్న, ఉపసర్పంచి రామిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు కచ్చితంగా పాటించాలి

## - మంగపేట ఎస్సై టీవీ ఆర్ సూరి

మంగపేట, మార్చి 31(ప్రజాదర్బార్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని పెట్రోల్ బంక్ నిర్వాహకులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని, వినియోగదారులకు నిబంధనల ప్రకారం సేవలు అందించాలని మంగపేట ఎస్సై టీ.వీ. ఆర్. సూరి పెట్రోల్ బంక్ యజమానులకు సూచనలు ఇచ్చారు. మంగళవారం మంగపేట పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ బంకు నిర్వాహకులతో ఎస్సై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. పెట్రోల్ బంకు పరిసరాలు పూర్తిగా కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మైనర్లకు బంకులలో పెట్రోల్ ఫిల్లింగ్ చేయకూడదని సూచించారు. ఒకవేళ నిబంధనలు విరుద్ధంగా పీలింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనాలలో మాత్రమే పెట్రోల్, డీజిల్, ఫిల్లింగ్ చేయాలన్నారు. బాటిల్స్, డ్రంబు లు, ట్యాంకర్లలో బిల్లింగ్ చేయకూడదని ఆదేశాలు జారీ చేశారు. పెట్రోల్ బంకుల ముందు లారీ, ఇతర వాహనాలను పార్కింగ్ చేయించవద్దన్నారు. పెట్రోల్ బంకుల ముందు వాహనాలు పార్కింగ్ చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ముందు జాగ్రత్త చర్యలు ఇచ్చారు వాహనాలు నిలిపితే బంకు యాజమాన్యంతో



పాటు వాహనదారులపై కేసులు నమోదు చేయబడతాయన్నారు . పెట్రోల్ బంకు నిర్వాకులు వినియోగదారులకు త్రాగునీరు సౌకర్యం, ఎయిర్ సౌకర్యంతో పాటు హైలెట్స్ వినియోగదారులకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేయాలన్నారు. పెట్రోల్ బంక్ యజమానులు వాహనదారులకు నిబంధన ప్రకారం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి, బంకులు నిర్వహించుకోవాలని తగు సూచనలను ఎస్సై సూరి ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్సై శ్రీకాంత్ తో పాటు పెట్రోల్ బంకుల యజమానులు పాల్గొన్నారు.

## పురాతన బావికి విద్యుత్

# మోటారును అందజేసిన మాన్దొడ్డి హసన్

అలంపూర్ నియోజకవర్గం మార్చి 31 ప్రజా దర్బార్: మండల కేంద్రమైన రాజోలిలోని పురాతన బావికి హసన్ విద్యుత్ మోటారును అందజేస్తున్నట్లు హామీ ఇవ్వడం జరిగింది .రాజోలి గ్రామం నడి ఊర్లోనున్న చెత్తాచెదారంతో పేరుకుపోయిన పురాతన బావిని కొందరు యువకులు: భారత రాష్ట్రపతి నుండి అవార్డు అందుకున్న సాహస బాలుడు రాజేష్ ,శేఖర్ తన అనుచరులతో కలిసి మూడు నెలల నుండి.. పట్టువీడని విక్రమార్కుడిలా దీక్ష తో భావి శుభ్రతకు పూనుకున్నారు .వీరి పట్టుదలను చూసి గ్రామానికి చెందిన కొందరు దాతలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అందులో భాగంగానే.. భావి చుట్టూ ఫినిషింగ్ చేశారు .ముఖ్యంగా బావిలోని నీరు బయటకు తోడేయడానికి విద్యుత్ మోటార్ అవసరం వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త .. "మై తెలంగాణ హ్యూమన్ రైట్స్ ఆఫ్ కౌన్సిల్ " రాష్ట్ర అధ్యక్షులు మాన్దొడ్డి హసన్ మంగళవారం రోజు స్వయంగా పురాతన బావిని సందర్శించి ,మొదటిగా భావి బాగు కోసం కష్టపడిన యువకుల సేవలను గుర్తించి వారిని అభినందించడం జరిగింది . హసన్ మాట్లాడుతూ.. బావికి అవసరమైన విద్యుత్



మోటార్ ను త్వరలోనే ..మా సంస్థ ఆధ్వర్యంలో అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కొత్త రాజోలికి చెందిన చిరంజీవి ఫ్యాన్స్ వారు మాన్దొడ్డి హసన్కు శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మద్దూర్ గోవర్ధన్ రెడ్డి ,సాహస బాలుడు రాజేష్ ,శేఖర్ ,మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు నిషాక్ ,నిర్జూరు అక్జర్ భాష, పూల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల విశ్వసాన్ని నిలబెట్టే విదంగా

# మున్సిపాలిటీ మరింత అభివృద్ధి..

### - షాద్ నగర్ ఏమ్మెల్యే వీర్లపల్లి శంకర్- రూ,30 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశాం -2026-27 కు బడ్జెట్ రూ,36కోట్ల 51లక్షలు




కొత్తూరు, మార్చి 31 (ప్రజా దర్బార్): ప్రజల విశ్వసాన్ని నిలబెట్టే విదంగా కొత్తూరు మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన 2026-27 బడ్జెట్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఏమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధి చేశామని అన్నారు. గత సమావేశంలో వచ్చిన సమస్యలను దాదాపు పూర్తి చేశామన్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం తన దృష్టికి తీసుకువచ్చిన పనులను పరిష్కరించడం జరిగిందని చెప్పారు. గత సంవత్సర కాలంలో రూ,30 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. మున్సిపాలిటీ పాలక వర్గం పదవి కాలం పూర్తయ్యే లోపు మిగిలిపోయిన పనులన్నీటిని పూర్తి చేస్తామని చెప్పారు. కొత్తూరు పట్టణంలో సెంట్రల్ లైటింగ్ తో పాటు సిసి రోడ్డు నిర్మాణం, దర్గా రోడ్డు, కుమ్మరిగూడ రోడ్డు అనేక పనులు చేశామని వివరించారు. 2026-27 బడ్జెట్ లో దాదాపు రూ,37కోట్ల తో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చూడతామని పేర్కొన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ లోని అనుబంధ గ్రామాల అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్,చింతకింది చంద్రకళ గౌడ్, బ్యాగరి ప్రసన్న లతా, పీర్లగూడెం మాధవి గౌడ్, వీరమోని హేమ ముదిరాజ్, కమ్మరి జయమ్మ ,మాదారం నర్సింహా గౌడ్,టౌన్ ప్లానింగ్ అధికారి హ్యాబిబున్నిసా, ఏయి, నరేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కొత్తూరు మున్సిపల్ లో బడ్జెట్ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండారెడ్డి సుమన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మాజీ సర్పంచ్ జెనిగ జగన్,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,నాయకులు ఆగిరు రవికుమార్ గుప్తా,చిల్కమర్రి నరసింహ,పెంటయ్య యాదవ్, తేజశ్వర్,నరసింహ గౌడ్,విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపాలిటీ 2026/2027 సం" బడ్జెట్

ప్రజా దర్బార్ నేరేడుచర్ల నేరేడుచర్ల 31 /3/ 2026 మున్సిపల్ బడ్జెట్ అంచనాలు 2026 మున్సిపల్ బడ్జెట్ మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకటరెడ్డి అధ్యక్షతన బడ్జెట్ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది నేరేడుచర్ల పురపాలక సంఘము 2026/27 సంవత్సరం బడ్జెట్ అంచనాలు ఈ క్రింది విధానం వేయడం జరిగింది (ఆదాయం) నేరేడుచర్ల పురపాలక ఆదాయం 464 కోట్ల మరియు ప్రభుత్వం నిధులు 33.71 కోట్ల మొత్తం 38.44 కోట్లు ఆస్తిపన్ను ద్వారా 1.72 కోట్లు పన్నేతర నిధులు ద్వారా 0.48 కోట్ల డిపాజిట్ రుణాలు ద్వారా 0.04 కోట్లు పారిశుద్ధ్య విభాగ శీ ద్వారా 0.36 లక్షల మరియు ప్రభుత్వ నుంచి వస్తాయని అంచనా ద్వారా ప్లాన్ నిధులు 2.04 కోట్లు నాన్ ప్లాన్ గ్రాండ్స్ కింద 1.45 కోట్లు ఇతర నిధులు కింది 30.22 కోట్ల మొత్తము గా 38.44 కోట్లు అంచనా వేయడం జరిగింది లి(వ్యయం)లి లివివిధ ప్రభుత్వం గ్రాండ్స్ ల కింద 38.44 కోట్లు ఖర్చు గా అంచనా వేయటం జరిగింది అలాగే 2026 /27 సంవత్సరం వ్యయాలను ఈ కింది విధంగా చూపడం జరిగింది సిబ్బంది జీతాలు 1.13 కోట్ల పారిశుద్ధ్యంనికి 1.09 కోట్ల విద్యుత్ చార్జీలు క్రింది 0.61 లోన్ కింద 0 లక్ష హరితహారం 10/ నిధులు కింది 0.57 కోట్ల పరిపాలన ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ కింది 1.25 కోట్ల విలీన ప్రాంతాలు మైనార్టీలకు 0.4 కోట్ల వివిధ అభివృద్ధి పనులు కింద 38 . 44 కోట్ల అంచనా వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ ఛైర్మన్ మరియు 6వ వార్డు కౌన్సిలర్ శ్రీ నూకల సందీప్ కుమార్ రెడ్డి కమిషనర్ శ్రీ చెన్నబోయిన




నాగరాజు , కౌన్సిల్ సభ్యులు యారవ లక్ష్మి , 2వ వార్డు కౌన్సిలర్, దొండపాటి అప్పిరెడ్డి 3వ వార్డు కౌన్సిలర్, కొణతం మంజుల , 4వ వార్డు కౌన్సిలర్, శ్రీ నన్నెపంగ శ్రీనివాస్, 5వ వార్డ్ కౌన్సిలర్ గారు, జ్యోతి వాస, 7వ వార్డు కౌన్సిలర్ తాళ్ళ లావణ్య , 8వ వార్డు కౌన్సిలర్, శ్రీ ఇంజమూరి శ్రీకాంత్, 9వ వార్డు కౌన్సిలర్ ఇంజమూరి వెంకటమ్మ, 10వ వార్డు కౌన్సిలర్ , షేక్ షాహీన్, 11 వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ అబ్దుల్ కలీం , 12వ వార్డు కౌన్సిలర్, బొలిశెట్టి లక్ష్మయ్య, 13వ వార్డు కౌన్సిలర్ , అర్రూరి విజయలక్ష్మి, 14వ వార్డు కౌన్సిలర్ మరియు మేనేజర్ షేక్ యాకుబ్ పాషా ఏ ఈ ఈ శ్రీమతి ౹ా.స్వాతి , జె ఏ ఓ శ్రీమతి ఐ.శారద , టి.ఎస్.పి శ్రీ ఖ.అంజయ్య మరియు కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.

# ప్రమాదవశాత్తు అగ్నికి అహుతైన క్రియేటివ్ ఈవెంట్స్ కార్యాలయ గోదామును సందర్శించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి, 31,గాజుల రామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో ఇటీవల విద్యుత్ షాక్ తో అగ్నికి ఆహుతైన క్రియేటివ్ ఈవెంట్స్ గోదాము ఘటన స్థలిని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సందర్శించి బాధితుడు, ఈవెంట్స్ నిర్వాహకుడు వన్మాల రాకేష్ కు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అగ్నికి ఆహుతైన గోదాములోని ఆస్తి నష్టాన్ని అంచనా వేసి బాధితుడిని ఆదుకుంటామన్నారు. బాధితుడిని పరామర్శించిన వారిలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, దూలప్ప, చంద్రశేఖర్ గౌడ్, ఉపేందర్, ఆంజనేయులు, బోయిని మహేష్, సుంకరి శివ, రాములు గౌడ్,



చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సంగమేష్, హమీద్, శ్రవణ్, సయ్యద్ రంజాన్, ప్రసాద్, జునైద్, శివా నాయక్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికులుగా పనిచేస్తూ చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలి

### - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న. - మున్సిపల్ చైర్మన్ కమిషనర్ కు పలుడిబండ్లతో కూడిన వినతి

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (ప్రజాదర్బార్): మున్సిపాలిటీ కార్మికులుగా పనిచేస్తూ మరణించిన కుటుంబాలను మునిసిపాలిటీ అన్ని విధాలుగా ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్మికులు పనిచేస్తూ ఈ మధ్యకాలంలో చనిపోవడం జరిగింది వారి కుటుంబలను ఆదుకోవాలని చైర్మన్ కమిషనర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ గతంలో కార్మికులు చనిపోతే వెంటనే వారి కుటుంబంలో ఒక్కరికిని పనిలో పెట్టుకుండేవారు కానీ గత సంవత్సర కాలం నుండి చనిపోయిన వారి కుటుంబాలకు పనిలో పెట్టుకోకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారు కాబట్టి ఇప్పటికైనా తక్షణమే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని చైర్మన్ కమిషనర్ పాలకమండలి ని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల అండగా ఉంటుందని భావించాం కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కాడ నుండి చనిపోయిన వారి కుటుంబాల్లో పని ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు ఇప్పటికైనా తక్షణమే ఇవ్వాలని లేనియెడల



రేపు రాబోయే కాలంలో మున్సిపాలిటీ కార్మికుల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు గుర్రాల పుష్పరాజ్, నగేష్, పుచ్చకాయలు ఎల్లయ్య, ఆవుల వీరన్న, ఇమ్మడి పద్మ, తప్పట శ్రీకాంత్, జానీ, మంజుల, జానీ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు వెలకట్టలేనివి..

### ఉచిత మజ్జిగ, అంబలి కేంద్రం ప్రారంభించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

మక్తల్ మార్చి31ప్రజా దర్బార్ మక్తల్ పట్టణంలో కొత్తసూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 28వ సంవత్సర వార్షిక మజ్జిగ అంబలి కేంద్రంను మఖ్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చేతుల మంగళవారం ప్రారంభించారు. కొత్త సూర్యనారాయణగుప్తా ఆధ్వర్యంలో సోదరులు కొత్త శ్రీనివాస్ గుప్తా, కొత్త జగదీశ్ గుప్తా, కొత్త నర్సిములు గుప్తా, డాక్టర్ కిరణ్ తదితరుల సమక్షంలో కొత్తసూగయ్య, రత్నమ్మ చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ప్రజలకు ఉచిత మజ్జిగ, అంబలి కేంద్రంను ప్రారంబించారు. గత 27 సంవత్సరాల నుంచి అంబలికేంద్రంను మఖ్తల్ పట్టణంలో కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, దీంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రి వాకిటి శ్రీహరి కొనియాడారు. బీదవారి పెళ్లిళ్లకు, పుస్తెలు, మెట్టలు, బట్టలు, బియ్యం తదితర వస్తువులు పంపిణీ చేస్తున్నామని కొత్త సూర్యనారాయణ గుప్తా తెలిపారు. పేదవిద్యార్థులు చదువుకునేందుకు ఆర్థికసాయం సైతం అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సేవాకార్యక్రమాలు చేపడుతున్న కొత్త సూర్యనారాయణగుప్తా, సోదరులకు పలువురు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు




బాలక్రిష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, బి.చంద్రకాంత్ గౌడ్, బి కొండయ్య, రాజుల ఆశిరెడ్డి , గణేష్, కట్టా సురేశ్ గుప్తా, కోళ్ల వెంకటేశ్, దేవరింటి నరసింహారెడ్డి, గోలపల్లి నారాయణ, చిన్న హనుమంతు, బి. నర్సింలు, అన్వర్, మనన్, కావలి ఆంజనేయులు, వల్లంపల్లి లక్ష్మణ్, నీలప్ప, రహీంపటేల్, పి.రంజిత్ రెడ్డి ,శుభోదయ రాములు, మందుల నరేందర్, రవికుమార్, అమర్, కల్లూరి గోవర్ధన్, చందాపూర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ టెండర్లు వాయిదా. ఏప్రిల్ ఒకటి 11 గంటలకు. చికెన్ టెండర్లు స్థానికులకే ఇవ్వాలని డిమాండ్



ఆమనగల్ ప్రతినిధి  మార్చి 31 ప్రజా దర్బార రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ లోని పట్టణంలోని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉన్నటువంటి అన్ని వ్యాపార రంగ చిరు వ్యాపారస్తులకు పండ్ల దుకాణం చికెన్ సెంటర్లు అనేక రకమైన వ్యాపార నిమిత్తం జీవనోపాధి కల్పించుకుంటున్నటువంటి చిరు వ్యాపారస్తు నుండి మున్సిపాలిటీ పన్ను కట్టడానికి నిర్ణయించిన టెండర్లను మున్సిపల్ కమిషనర్ శంకర్ వాయిదా వేశారు అదేవిధంగా స్థానిక నాయకులు చికెన్ వ్యర్థ పదార్థాలను స్థానికులకే ఇవ్వాలని కమిషన్కు వినతిపత్రం సమర్పించారు

## బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులుగా చింతల మాణిక్యరెడ్డి, శ్రీనివాస్ వర్మ

అల్వాల్, మార్చి 31 (ప్రజాదర్బార్): ఎల్లవేళలా పార్టీకి అందుబాటులో ఉంటూ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తామని.. రానున్న ఎన్నికల్లో జిహెచ్ఎంసీతో పాటు రాష్ట్రంలో కూడా బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామని, పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం కృషి చేస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియామకమైన, అల్వాల్ బీజేపీ నాయకులు చింతల మాణిక్య రెడ్డి, శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. మంగళవారం వారు అల్వాల్లో విలేకరులతో మాట్లాడారు.. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అవకాశం కల్పించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను వారు మర్యాదపూర్వకంగా కలిసామని వెల్లడించారు.

# వార్.. వార్.. వార్..
# పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న వార్.

**- భారతదేశ పై తీవ్ర ప్రభావం- మళ్లీ కిరోసిన్ పంపిణీ- రాష్ట్రాలకు తిరిగి కేటాయింపు- నేడో,రేపు పంపిణీ పై స్పష్టత- పంపిణీ ఎలా అనే దాని పైన అంతర్మాధనం- గ్యాస్ కు ప్రత్యామ్నాయంగా వినియోగంపై దృష్టి**



కొత్తూరు, మార్చి 31 (ప్రజా దర్బార్): ఎప్పుడో దశాబ్దాల క్రితం ఆగిపోయిన రేషన్ కిరోసిన్ పంపిణీ మళ్లీ తాత్కాలికంగా మొదలయ్యే అవకాశం కనిపిస్తుంది. యుద్ధం కారణంగా ఎల్పిజి కొరత రోజురోజుకు తీవ్ర రూపం దాల్చుతోంది. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న యుద్ధం ఇప్పటికిప్పుడు ముగిసే అవకాశం లేకపోవడంతో ఎల్పీజీ పంపిణీ పై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఎల్పిజి కొరత కారణంగా ఇప్పటికే పెద్ద సంఖ్యలో వాణిజ్య వ్యాపారాలు స్తంభించిపోయాయి. దీని ప్రభావం సామాన్య ప్రజలపై పడకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. అందులో భాగంగా తిరిగి కిరోసిన్ పంపిణీ ప్రారంభించాలని నిర్ణయించింది. ఇప్పటికే రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో కిరోసిన్ కేటాయింపులు కూడా చేసింది. ఈ కిరోసిన్ పంపిణీ ఎలా అనే దానిపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నేడో రేపు నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం. మధ్య ఆసియాల యుద్ధం రోజురోజుకు తీవ్రతరమవుతుంది. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న యుద్ధం మరిన్ని దేశాలకు వ్యాపిస్తుంది. పశ్చిమ ఆసియాలోని అనేక చమురు శుద్ధి కర్మాగారాలపై ఇరాన్ బాంబులు వర్షం కురిపిస్తుంది. కువైట్, బెహరాన్, యూఏఈ, లాంటి దేశాలలో చమురు శుద్ధి స్తంభించిపోతుంది. మరోవైపు హర్మూజ్ జలసంధి ద్వారా చమురు, గ్యాస్ రవాణా చేసే నౌకలను ఇరాన్ దాడి చేసి పేల్చివేసింది. ఈ కారణంగా అటు చమురు రవాణా తో పాటు ఎల్పిజి గ్యాస్ రవాణాకు ఆటంకం కలుగుతుంది. దీని ప్రభావం మన దేశంపై ఎక్కువగా పడింది. దేశ అవసరాలకు హార్మోజ్ జల సంధి ద్వారానే ఎక్కువగా చమురు, గ్యాస్ రవాణా జరుగుతుంది. గత ఇరవై రోజులుగా యుద్ధం కారణం గా దేశవ్యాప్తంగా ఎల్పిజి నిల్వలు తగ్గిపోవడం ప్రజల నుంచి డిమాండ్ ఒక్కసారిగా పెరగడంతో ఇబ్బందికర పరిస్థితి తలెత్తుతుంది. ఎల్పిజి గ్యాస్ పై ఆధారపడిన వాణిజ్య, వ్యాపారాలు మొత్తంగా మూతపడే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. తాజా పరిస్థితులతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది.

రాష్ట్రాలకు కిరోసిన్ కేటాయింపులు.

ఎల్పిజి గ్యాస్ కొరతను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యమ్యాయాలపై దృష్టి సారించింది. అందులో భాగంగా కిరోసిన్ పంపిణీ ప్రారంభించాలని నిర్ణయించింది. ఎల్పిజి కొరత సామాన్య ప్రజలపై పడకుండా ఉండేందుకు కేంద్రం మొదటి ప్రాధాన్యత ఇస్తుంది. మరోసారి సబ్సిడీపై పేద మధ్యతరగతి ప్రజలకు రాయితీపై కిరోసిన్ పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కిరోసిన్ కేటాయింపులు కూడా చేశారు. ఈ కిరోసిన్ కేటాయింపులు రాష్ట్రంకు చేరుకున్నట్లు పౌర సరఫరాల శాఖ అధికారులు కూడా ఇప్పటికే వెల్లడించారు. ప్రజలకు కిరోసిన్ పంపిణీ ఎలా చేయాలి అనేది నేడు రేపు పౌరసరఫరాల శాఖ నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తుంది. చాలాకాలం క్రితమే ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడియస్) ద్వారా పంపిణీ చేసిన సబ్సిడీ కిరోసిన్ పంపిణీ నిలిపివేశారు.

ఎలా పంపిణీ చేస్తారు..?

చాలా రాష్ట్రాలలో పదేళ్ల క్రితమే కిరోసిన్ పంపిణీ వ్యవస్థ నిలిచిపోయింది. అప్పట్లో ప్రత్యేక డీలర్ల ద్వారా బిపిఎస్ కుటుంబాలకు



కిరోసిన్ పంపిణీ చేస్తూ వచ్చారు. కిరోసిన్ పంపిణీ ఆగిపోవడంతో డీలర్లను కూడా తొలగించారు. తాజాగా సబ్సిడీ కిరోసిన్ పంపిణీ ఎలా అనేది చర్చనీయంశంగా మారింది. పేదలకు ఉచితంగా కిరోసిన్ పంపిణీ చేస్తారా లేదంటే ధరలు నిర్ణయిస్తారా అనేది కూడా వెల్లడి కావాల్సి ఉంది. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద పెద్ద ఎత్తున గ్యాస్ కనెక్షన్లను కేంద్రం అందించడం ప్రారంభించి కిరోసిన్ పంపిణీ నిలిచివేపిసింది. తాజాగా కిరోసిన్ పంపిణీ చేయాలని మరోసారి కేంద్రం నిర్ణయించి రాష్ట్రాలకు కేటాయింపులు చేయడంతో పరిస్థితి మొదటికి వచ్చింది. కిరోసిన్ పంపిణీ ఎలా ఉన్నా వాడకం ఎలా అనేది ప్రజలలో అయోమయం సృష్టిస్తోంది. కిరోసిన్ స్టవ్ లను తిరిగి కొనుగోలు చేయాల్సి ఉ ంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు . మధ్య ఆసియాలో కొనసాగుతున్న యుద్ధ ప్రభావం ఎంతకాలం కొనసాగుతుంది అనేదానిపై స్పష్టత లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఎల్పిజి గ్యాస్ కోరుతను అధిగమించేందుకు సబ్సిడీ కిరోసిన్ పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది.

## పెంజర్ల గ్రామపంచాయతీ
# పాలకవర్గం పనితీరు "భేష్".

### కొత్తూరు మండల ప్రత్యేక అధికారి హరీష్.





కొత్తూరు, మార్చి 31 (ప్రజా దర్బార్): పెంజర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ తో పాటు పాలకవర్గం పనితీరు భేష్ అని జిల్లా అధికారి కొత్తూరు మండల ప్రత్యేక అధికారి హరీష్ కితాబు ఇచ్చారు. మంగళవారం ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయన కొత్తూరు మండలం లోని పెంజర్ల గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని అంగన్వాడి, పల్లె ప్రగతి డంపింగ్ యార్డ్, నర్సరీ, గ్రామపంచాయతీ రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి హరీష్ మాట్లాడుతూ పెంజర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేయడం ఎంతో అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్, అరుంధతి, పెంజర్ల ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి, వార్డు సభ్యులు వేదాంత చారి, బుజ్జి, మంద మాధవి, డి, శారద, అర్బాస్,ఆర్,రాములు కహాసింగ్ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్, గ్రామపంచాయతీ కార్యదర్శి గౌస్, పాల్గొన్నారు.

## దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి :బిజెపి



నాగారం ప్రజాదర్బార్: (మార్చి 31) తుంగతుర్తి నియోజకవర్గ స్థాయిలో ఏప్రిల్ 4, 5వ తారీఖులలో నిర్వహించే దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు మేడబోయిన యాదగిరి పిలుపునిచ్చారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ 2026 కార్యక్రమంలో భాగంగా మంగళవారం లక్ష్మాపురం గ్రామంలో బిజెపి పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేడబోయిన యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏప్రిల్ 4, 5వ తారీఖులలో తిరుమలగిరి పట్టణ కేంద్రంలో బీజేపీ కార్యకర్తలకు 24 గంటల శిక్షణ శిబిరాల ద్వారా సిద్ధాంతపరమైన అవగాహన, సాంఘిక సవాళ్లను ఎదుర్కోవడం, పార్టీ నిర్మాణంపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి బిజెపి పార్టీ కార్యకర్త హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాగారం మండల అధ్యక్షులు కుంభం కరుణాకర్,బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు దేశగాని నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు శాగంటి సత్తయ్య, జాటోత్ నెహ్రు, బూత్ అధ్యక్షులు శాగంటి వీరభద్రయ్య, పార్టీ నాయకులు జాటోత్ నరేష్, శాగంటి శ్రీను శాగంటి బిక్షం గెండెల ఉప్పలయ్య మేడబోయిన శ్రీకాంత్, భాషబోయిన యాదగిరి, నీలం లింగయ్య పాల్గొన్నారు.

## కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థాన డైరెక్టర్లకు సన్మానం



మహాదేవపూర్, ప్రజాదర్బార్, మార్చి 31, శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లుగా నూతనంగా ఎన్నుకోబడిన దొడ్ల అశోక్, కుంభం పద్మకు ఈ రోజు ఘన సన్మానం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కం అశోక్ స్వగృహంలో వారిని శాలువాలతో సత్కరించి హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దొడ్ల అశోక్, కుంభం పద్మ దేవస్థాన అభివృద్ధికి కృషి చేసి భక్తులకు మెరుగైన సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి నియామకం ఈ ప్రాంతానికి గౌరవ విషయం అని పేర్కొన్నారు.కార్యక్రమంలో భూపాలపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కంఅశోక్ అంబట్పల్లి మాజీ సర్పంచ్ విలాస్రావు,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కోటసమ్మయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శివరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతెసాంబయ్య, పర్వవేణి లచ్చయ్య యాదవ్, మధు నేత గోగుల తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు నూతనంగా ఎన్నుకోబడిన డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,31,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రఫియా బేగం, కోటిరెడ్డి, గుడిపల్లి శిరీష, సుబ్బారావు, లలిత, గుత్తి నాగభూషణం గార్లు గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి మంగళవారం తన నివాసం వద్ద మూడు లక్షల యాభై వేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా గార్లు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, మాజీ కార్పోరేటర్ ఏనుగు శ్రీనివాసరెడ్డి, మోటె శ్రీనివాస్ యాదవ్, గుమస్తా మధుసూదన్, సుజాత, సుధాకర్, మరియు జహంగీర్, రఘు గౌడ్, బురాన్, బాల్ రెడ్డి మరియు లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు,

## ప్రకృతి వ్యవసాయంతోనే రైతులకు ఆర్థికాభివృద్ధి:-రైతు బోయ శ్రీను



అయిజ మార్చి 31(ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మండల కేంద్రంలో మంగళవారం రైతు వేదిక లో నిర్వహించిన రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన చిన్నతాండ్రపాడు గ్రామానికి చెందిన ఆదర్శ రైతు బోయ శ్రీను మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించి, ఆర్థికాభివృద్ధి సాధించే అవకాశం ఉందని రైతు బోయ శ్రీను అన్నారు. మంగళవారం అయిజ రైతు వేదికలో నిర్వహించిన 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్లో ఆయన పాల్గొన్నారు. మరియు ఈ సందర్భంగా బీజామృతం, జీవామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం వంటి ప్రకృతి సిద్ధమైన ఎరువుల తయారీ విధానాన్ని, అలాగే దేశవాళీ వరి, మిరప రకాల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ జనార్ధన్, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి:సిఐటియు



జిన్నారం, మార్చి 31,(ప్రజాదర్బార్) : జిన్నారం మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ జనార్దన్కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ, గత ఆరు నెలలుగా మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. మున్సిపల్ కార్మికులే పట్టణ పారిశుద్ధ్యానికి వెన్నెముకలని, వారు నిరంతరం కష్టపడి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నప్పటికీ వారికి కనీస హక్కులు కూడా కల్పించకపోవడం బాధాకరమన్నారు. మున్సిపల్ కార్మికులు లేకపోతే పారిశుద్ధ్య పనులు పూర్తిగా స్థంభించిపోతాయని, దాంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆయన హెచ్చరించారు. ఇలాంటి కీలక సేవలు అందిస్తున్న కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించకపోతే వారు తమ కుటుంబాలను ఎలా పోషించగలరని ప్రశ్నించారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదే విధంగా కార్మికులకు అవసరమైన భద్రతా పరికరాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని కూడా కోరారు. కార్మికుల సంక్షేమంపై మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉ ందన్నారు.ఈ విషయంపై స్పందించిన మున్సిపల్ చైర్మన్ జనార్దన్, కార్మికుల సమస్యలను, బకాయి జీతాల సమస్యను అత్యవసరంగా పరిష్కరించే దిశగా చర్యలు ప్రారంభిస్తామని తెలిపారు. అతి త్వరలోనే కార్మికులందరికీ వేతనాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Wednesday, April,1 , 2026

# బాధిత కుటుంబాలకు భరోసా

# పలు గ్రామాల వారికి లభించిన ఆర్థిక సాయం

## - చౌదరిగూడ మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేత- స్థానిక నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



కొందుర్గు మార్చి31(ప్రజాదర్బార్):–షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని జిల్లేడు చౌదరిగూడ మండలంలో సీఎంఆర్ఎఫ్ (జవీ=ఖీ) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. స్థానిక నాయకుల చేతుల మీదుగా ఈ చెక్కులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య, అత్యవసర అవసరాల సమయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న వేళ ఈ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ప్రజల సమస్యలపై తక్షణ స్పందనతో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులు ఈ సహాయం పొందారు. ఎదిర గ్రామానికి చెందిన ఉరడి లక్ష్మమ్మ, చౌదరిగూడెం గ్రామానికి చెందిన వడ్డే అమృత, పద్మారం గ్రామానికి చెందిన బొమ్మగల నరసింహులు, పిర్జాపూర్ గ్రామానికి చెందిన ఈద ఆశన్న, తుమ్మలపల్లి గ్రామానికి చెందిన పిట్ట బుచ్చయ్య, చలివేంద్రంపల్లి గ్రామానికి చెందిన పి. హాసిని, పెద్ద ఎలికిచర్ల గ్రామానికి చెందిన బొట్ల సాయిచరణ్, లచ్చంపేట గ్రామానికి చెందిన చుక్క కుమార్ తదితరులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లేడు చౌదరిగూడ మండల మాజీ జడ్పిటిసి సభ్యులు స్వరూప రాములు, కొందుర్గు మండల మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవ్‌పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి, మండల మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాబురావు, సీనియర్ నాయకులు సింగపూర్ రాంరెడ్డి, రమేష్ నాయక్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మోహనాచారి తదితరులు హాజరయ్యారు. అదేవిధంగా వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, యువ నాయకులు, సామాజిక కార్యకర్తలు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. --ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి అర్హుడికి సహాయం అందించడమే లక్ష్యం -- నాయకులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో ప్రతి అర్హుడికి చేరవేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.

# ఉచిత బస్సు ప్రారంభించి రెండు ఏళ్ళు: జిల్లా కలెక్టర్

వరంగల్ ప్రజాదర్బార్ మార్చి31: 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమల ంలో భాగం గా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకుపైగా పూర్తి అయి, ఈ నెల 29 వ తేదీ నాటికి మహాలక్ష్మి పథకం ద్వారా 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి ?10,000 కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని వరంగల్ బస్ స్టేషన్ ఆవరణ లో ఏర్పాటు చేసిన విజయోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ డా.సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణితో కలసి పాల్గొన్నారు. అత్యధిక ప్రయాణాలు చేసిన వివిధ రంగాలకు చెందిన మహిళలను అతిథులు శాలువాలతో సత్కరించి బహుమతులను ప్రధానం చేశారు.అదనపు కలెక్టర్ సంధ్యా రాణి స్థానిక డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, డి ఆర్ డి ఓ రామ్



రెడ్డి, డి ఆర్ ఓ విజయ లక్ష్మీ, డిపో మేనేజర్ ధరం సింగ్, అసిస్టెంట్ మేనేజర్ నజియా సుల్తానా, తహసిల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2న మక్తల్ పట్టణంలో జరిగే వీర హనుమాన్ విజయ శోభాయాత్రను విజయవంతం చేయండి



మక్తల్ మార్చి 31 ప్రజా దర్బార్ మక్తల్ స్థానిక మక్తల్ పట్టణంలో తేదీ: 02-04-2025 గురువారం రోజు విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి శోభాయాత్ర మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ చౌరస్తా ఉమామహేశ్వర ఆలయం నుండి సాయంత్రము 5:00 నిమిషాలకు ప్రారంభమవుతూ చత్రపతి నగర్, యాదవ నగర్, బ్రాహ్మణవాడ,వాకిటి వీధి, గాంధీ చౌక్, ఆజాద్ నగర్ మీదుగా శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం కు చేరుకుంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గౌరవ ప్రజా ప్రతినిధులు, పట్టణ వివిధ పార్టీల ప్రముఖులు, అధికారులు,అనధికారులు, వివిధ హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సంఘాల సభ్యులు, వివిధ భజన మండలీల సభ్యులు, వివిధ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామాన కూడ ఆంజనేయ స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి వీర హనుమాన్ విజయ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జట్ల హనుమంతు ప్రధాన కార్యదర్శి, నారాయణపేట జిల్లా సహ కార్యదర్శి భాస్కర్ రెడ్డి. పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న. బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ రాహుల్.సహా సంయోజక్ శివ. గోరక్ష ప్రముక్ అనిల్. మండల సంయోజక్ రామాంజనేయులు. నవీన్. పరశురాం. బజరంగ్ దళ్ కార్యకర్తలు ఇతరతులు పాల్గొన్నారు

# బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా బృందావనపురం వాసి బండారు కవిత

నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్; నడిగూడెం మండలం బృందావన పురం గ్రామానికి చెందిన బండారు కవితా రెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా నియమితులవడం పట్ల పార్టీ శ్రేణులు,కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆమె సేవలను గుర్తించిన పార్టీ ఉన్నత నాయకత్వం ఈ బాధ్యతలను అప్పగించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బండారు కవిత రెడ్డి మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా మరింత కృషి చేస్తానని అన్నారు. కోదాడ నియోజకవర్గం లో మరియు రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి నుండి పనిచేస్తూ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేరవేసేందుకు కట్టుబడి ఉంటాన ని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు



యాదవ్ ,పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజా సేవలో ముందుండాలని ఆకాంక్షించారు

# ఆల్వాల్ అయ్యంగారి బస్తీలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

అల్వాల్, మార్చి 31 (ప్రజాదర్బార్) : అల్వాల్ సర్కిల్, ఓల్డ్ ఆల్వాల్ పరిధిలోని అయ్యంగారి బస్తీలో మంగళవారం మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు బస్తీలో ఎప్పుడో ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థ ప్రస్తుతం జటిలంగా మారిందని, తరచూ సమస్యలు ఎదురవుతున్నాయని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు చంద్రశేఖర్, నరేందర్ స్వామి, శ్రీకాంత్, నాయకులు లింగారెడ్డి, సాజిద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# అహింస,సత్యం మార్గంలో పయనించడమే మహావీరునికి ఇచ్చే అసలైన నివాళి:కలెక్టర్ రాజర్షిషా

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి31: అహింస, సత్యం మార్గంలో పయనించడమే భగవాన్ మహావీరునికి ఇచ్చే అసలైన నివాళి అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. స్థానిక రాణిసతిజీ కాలనీలోని మహావీర్ భవన్‌లో మంగళవారం భగవాన్ మహావీర్ స్వామి జన్మ కళ్యాణక్ మహోత్సవం (మహావీర్ జయంతి) వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, జైన్ సమాజం పరిమాణంలో చిన్నదైనప్పటికీ, వారు పాటించే సూత్రాలు దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. భగవాన్ మహావీరుడు బోధించిన సత్యం, అహింస అనే సూత్రాలు కేవలం జైన్ సమాజానికి మాత్రమే పరిమితం కాదని, అవి యావత్ మానవాళికి దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. గతంలోనూ ప్రధానమంత్రి జైన్ సమాజం యొక్క ప్రాముఖ్యతను వివరించారని గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో భాగంగా పేదలకు, అట్టడుగు వర్గాలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా వైద్యులు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, వ్యాపారవేత్తలు పేదలకు పౌష్టికాహారం అందించడం వంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. మహావీర్ జయంతి రోజున అహింసను చాటిచెప్పేలా మాంసాహార విక్రయశాలలను మూసివేయడంపై అమలు చేసే దిశగా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. "జీవించు – జీవించనివ్వు" అనే నినాదాన్ని ప్రతి



ఒక్కరూ స్మరించుకోవాలని, మనుషులకే కాకుండా మూగ జీవాలకు, ప్రకృతికి కూడా హాని తలపెట్టకూడదని ఉద్ఘాటించారు. జైన్ సూత్రాలను చిన్నతనం నుంచే పిల్లల్లో పెంపొందించడం ద్వారా వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జైన్ సమాజం ప్రతినిధులు కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జైన్ సమాజం ప్రతినిధులు అజయ్ కుమార్ బోగవత్, రుషబ్ కందర్, విపుల్ కందర్, ధరమ్ చాంద్ చౌదరి, భక్తులు, అధికారులు, సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉద్యోగ అన్వేషకులుగా కాకుండా

# ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలి



గద్వాల మార్చ్ 31 ప్రజాదర్బార్: విద్యార్థులు తాము చదివే కోర్సుల్లోని సబ్జెక్టులపై నైపుణ్యాలు సాధించాలని, ఆ దిశగా జీవితంలో స్థిరపడేందుకు ప్రణాళికలు వేసుకుని ముందుకు సాగితే స్వయం ఉపాధి రంగంలో రాణించవచ్చని గద్వాల జిల్లా ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ టి. రామలింగేశ్వర గౌడ్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం మంగళవారం గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ లో చదివే విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ విభాగం, వ్యవస్థాపక అభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పథకాలు, అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

యువత ఉద్యోగాన్వేషకులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాల్సిన అవసరమున్నదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆత్మ నిర్భరభారత్ వికాసిత్ భారత్ లాంటి కార్యక్రమాలతో పాటు పలు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను సైతం విద్యార్థులకు వివరించారు. కేంద్ర,రాష్ట ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు పథకాలను గురించి వివరించి, బ్యాంకు రుణాలు,సబ్సిడీలు ఎలా పొందవచ్చు అనే అంశాలను స్పష్టంగా తెలియజేశారు. అలాగే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ , డాక్యుమెంట్స్, అప్లికేషన్ ప్రాసెస్ పై స్టెప్ బై స్టెప్ మార్గదర్శనం అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. మీనాక్షి మాట్లాడుతూ, విద్యార్థినులు ఈ వర్క్‌షాప్‌ను సద్వినియోగం చేసుకొని తమలోని ప్రతిభను వెలికి తీసి స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని, ఆత్మనిర్భర భారత్ లక్ష్యాన్ని సాధించడంలో తమ వంతు పాత్ర పోషించాలని ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో యువత ముఖ్య పాత్ర పోషించాలని ఆమె సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో ఎంట్రప్రెన్యూర్ డెవలప్మెంట్ సెల్ జిల్లా మేనేజర్ దయాకర్, అసిస్టెంట్ మేనేజర్ శ్యామల, కళాశాలౖశ్రీఖషెవ-ఎవత్ జవశ్రీశ్రీ కన్వీనర్ ఎం. సమత, ఎన్ఎస్ ఎస్ కోఆర్డినేటర్ బి. జగన్ మోహన్ అధ్యాపకులు ఎం దేవుజా, లక్ష్మీనారాయణ బ్రహ్మేశ్వర్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు

## పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి

# దేవాలయానికి విరాళం అందజేత

కుల్కచర్ల,మార్చి 31(ప్రజాదర్బార్ )ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వినాయక వెండి తొడుగు,ఇత్తడి గంటను దాతలు విరాళంగా ఆలయ పూజారులకు అందజేశారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులో ఉన్న ప్రసిద్ధి గాంచిన శైవక్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉన్న వినాయక విగ్రహానికి షాద్ నగర్ కు చెందిన శాలిని అమర్నాథ్ దంపతులు 95తులాల వెండి తొడుగును ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి విగ్రహానికి అలంకరించారు. అదే విధంగా అంతారం గ్రామనికి చెందిన బాసుపల్లి శాంతిరెడ్డి దంపతులు 50కిలోల ఇత్తడి గంటను బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారిని, కుటుంబ సభ్యులను



ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు పాండుశర్మ, దశరథం తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి:జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (ప్రజాదర్బార్): పట్టణాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని మునిసిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన మహబూబాబాద్ మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మునిసిపల్ చట్టం-2019 పై ప్రతి ఒక్క వార్డు కౌన్సిలర్లు, అధికారులు అవగాహన ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల అభివృద్ధికి బడ్జెట్ ప్రణాళికలను సమర్థవంతంగా రూపొందించి అమలు చేయాలని సూచించారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ,త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో మొదటిసారిగా పాల్గొన్న కౌన్సిల్ సభ్యులను అభినందించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంను మున్సిపాలిటీలలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, అందుకు మున్సిపల్ సిబ్బంది కృషి చేయడంతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా వార్డుల్లో పర్యటిస్తూ చెత్త తొలగింపు, డ్రైనేజీలను శుభ్రపరచడం, రోడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మునిసిపాలిటీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.92 కోట్ల 68 లక్షల 69 వేల ఆదాయం, రూ.92 కోట్ల 66 లక్షల 70 వేల వ్యయంతో బడ్జెట్ ను ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, చైర్పర్సన్ జ్యోతి రమేష్, వైస్ చైర్పర్సన్ సూర్ణపు సోమయ్య, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మాకుల వేంకటేశ్వరుడు కళ్యాణం చూద్దాం.. రారండి...

# మొదలైన స్వామి వారి బ్రహ్మోత్సవాలు

## - తరలిరానున్న వేలాది భక్తులు- గురువారం రేపే స్వామివారి కళ్యాణం- 15న బండ్లు తిరుగుట (పారువేట)





మరిపెడ ప్రజా దర్బార్ మార్చి31:- మాకుల వెంకటేశ్వర స్వామి అంటేనే.భక్తులు కోరిన కోర్కెలు తీర్చే మహిమాన్వితుడు మాకుల వేంకటేశ్వరస్వామి. అలివేలు మంగ-పద్మావతి సమేత నిత్యపూజలు అందుకుంటున్న వేంకటే శ్వరస్వామి ఆలయం చిన్న తిరుపతిగా వెలుగొందుతోంది. ఏటా చైత్రశుద్ధ ఏకాదశి నుంచి చైత్ర శుద్ధ బహుళ త్రయోదశి వరకు జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వేలాది మంది భక్తులు మరిపెడ మాకుల వేంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలకు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కోసం దేవాలయ శాఖ అధికారులు, ఆలయ నిర్వాహకులు ఇప్ప టికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఏప్రిల్ 15 వరకు నిత్యం ఆర్చకులు హోమాలు, పూజలు, అర్చ నలు, అభిషేకాలను నిర్వహిస్తారు. గురువారం రాత్రి వేంక టేశ్వరుడి కల్యాణం. 15 తేదీన బుధవారం అలివేలు మంగ-పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి అశ్వ వాహనంపై లోకా కల్యాణార్థం బండ్లు తిరుగుట పారువేటకు అడవికి వెళ్లుతారు. ఈ బ్రహ్మోత్సవాల్లో అత్యం త పెద్దది. ఈ కల్యాణోత్సవానికి మాజీ ఎంపీ, ఆర్.సురేందర్ రెడ్డి దంపతులు తలంబ్రాలు, పట్టువస్త్రాలను సమర్పిస్తారు. భక్తులు మొక్కులు చెల్లించి మ్యారామా భవానీ తల్లికి జంతుబలులు ఇచ్చి బంధుమిత్రులకు విందు భోజనాలు ఏర్పాటు చేస్తారు. స్వామివారి కల్యాణానికి వచ్చిన భక్తులకు ఎట్లాంటి ఇబ్బందులు కలగనివ్వం అని వెంకట్రావు, ఆలయ ఈవో అన్నారు. వసతి సౌకర్యంతో పాటు తాగునీటి వసతి కలిపిస్తున్నాం అని అన్నారు.మహిళల కోసం తాత్కాలిక స్నానఘట్టా లను ఏర్పాటు చేశాం.



చలువ పందిళ్లు ఏర్పాటు చేశాం. ఈ ప్రాంతంలో వేంకటేశ్వరస్వామి స్వయంభువై భక్తుల కోరిన కోర్కెలు తీరుస్తున్నట్లు ఇక్కడి పూర్వీకులు చెబుతున్నారు. అప్పటి నుంచే ఈ ఆలయానికి నల్లాన్ చక్రవర్తుల రామానుజాచా ర్యుల వంశస్థులు ప్రత్యేక పూజలు జరుపుతున్నారు. వారి ఆలనాపాలనతోనే ఆలయం దీనా. దినాభివృద్ధి చెంది భక్తులకు ఇలువేల్పు ఆరాధ్యుడిగా మాకుల వేంకటేశ్వరస్వా మి నిలిచారు. కురవి మండలం బల పాల శివారు లింగ్యాతండాకు చెందిన భావుసింగ్ బావ వేంకటేశ్వరస్వామికి మొదటి భక్తుడని ఇక్కడి గిరిజనులు చెబుతుంటారు. ఈ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలోనే గిరిజనుల ఆరాధ్య దేవత మ్యారామా భవానీ వెలిసి ఉన్నారు. ఈ తల్లి విగ్రహ ప్రతిష్ఠ గత సంవత్సరంలో వైభవంగా నిర్వహించామని జగన్నాథచార్యులు అనువంశిక చైర్మన్ అన్నారు.

# బీరప్ప కళ్యాణ మహోత్సవం..

# పోసానిపేట్‌లో భక్తుల కోలాహలం

రామారెడ్డి, 31 మార్చి, ( ప్రజాదర్బార్ ): రామారెడ్డి మండలంలోని పోసానిపేట్ గ్రామంలో బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం ఉత్సవా లు ఘనంగా నిర్వహిస్తారని కురుమా సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ,కోలాహలంగా,భక్తి భావంతో ఐదు సంవ త్సరాలకు ఒకసారి జరుగుతున్న ఈ మహోత్సవానికి స్థానిక ప్రజలు మాత్రమే కాకుండా చుట్టు పక్క గ్రామాల నుంచీ బంధువులు వందల సంఖ్య లో భక్తులు తరలివస్తారని కురుమ సంఘ సభ్యులు తెలిపారు.వాల్ పోస్టర్లు, కరపత్రికలు ప్రచారం ద్వారా ఈ పండుగ గురించి ఇంకా ఎక్కువ మందికి తెలుసుకునేలా చేస్తాయని చెప్పారు. ఆహ్వాన పత్రిక ప్రకారం ప్రతిరోజు కార్యక్రమాలు బీరప్ప కళ్యాణ మహోత్సవం చైత్ర బ॥ పాడ్యమి తేదీ 03-04-2026 శుక్రవారం నుంచి 10-04-2026 శుక్రవారం వరకు 8 రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనున్నట్టు ఆహ్వాన పత్రిక తెలియ జేసింది. మొదటి రోజైన 03-04-2026న పోచమ్మ బోనాలు తీయడం ద్వారా పండుగ ప్రారంభమవు తోందన్నారు. 04-04-2026న మైలబోనం, గద్దె బోనం తీయడంతో ఊరు పూర్తిగా సందడి వాతా వరణంగా మారుతుందన్నారు. 05-04-2026న ఉదయం 08:00 గం॥లకు గంగకు వెళ్లి బీరప్పకు గంగా బోనాలు తీసుకురావడం, మధ్యాహ్నం 01:00 గం॥లకు ఓడి బీయ్యం సుంకు ఇవ్వడం, రాత్రి 07:30 గం॥లకు లగ్గం బోనాలు తీయడం వంటి కార్యక్రమాలు చేపట్టబడుతున్నామని అన్నారు.బీరప్ప కళ్యాణం, బోనాలు, ఒగ్గు కథలతో పండుగ ముచ్చట్లు ప్రారంభం అవుతాయన్నారు. 06-04-2026న ఉదయం 09:15 గం॥లకు శ్రీ బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం పాండ్యా దిష్టంగా ప్రారంభమవుతుందన్నారు. ఉదయం 10:00 గం॥ల నుంచి మధ్యాహ్నం 01:00 గం॥ల వరకు అన్నదానం నిర్వహించడం, గోర్లు జర్త పట్ట డం, గావు మందల్లో సరుగు వేయడం వంటి ప్రత్యే క కార్యక్రమాలతో ఈ రోజు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. 07-04-2026న ఉదయం 08:30 గం॥లకు జోగు వేశాలు,సాయంత్రం 04:00 గం॥లకు ఎల్లమ్మకథ బీర్ల బృందం వారిచే నిర్వహి స్తామని అన్నారు. 08-04-2026న ఉదయం 08:30 గం॥లకు గారడి వేశం, సాయం త్రం 07:15 గం॥లకు నాగవెళ్ళి బోనాలు, రాత్రి 10:00 గం॥లకు సముతులవాదం తెల్లవారే వరకు సాగుతుం ది. 09-04-2026న నాగవెళ్ళి, అక్క మహంకాళి, బీరయ్య




దేవుని కథలు చెప్పబడతా యి. చివరి రోజైన 10-04-2026న బీరప్ప ఓడి బియ్యం అన్నదానం, బయన్న బోనం, గొంగల్ల కథ వంటి కార్యక్రమాలతో ఈ మహోత్సవం ముగిస్తారని తెలిపారు. పోసానిపేట్‌లో బీరప్ప పండుగ సాంస్కృ తిక విశేషం..బీరప్ప పండుగ కురుమ--గొల్ల సమాజాలకు కులదైవ పూజా మాత్రమే కాకుండా, సాంస్కృతిక గుర్తింపునీ తీసుకురావడం విశేషం. బోనాలు, గారడి వేషం, గోర్లు జర్త, ఒగ్గు కథలు, నాగవెళ్ళి బోనాలు వంటి ఆచారాలు పండుగలో ప్రత్యేకంగా నెలకొంటాయి. ఈ పండుగ ద్వారా కురుమ సంఘం తన సంప్రదాయాలను స్థానిక ప్రజలు మాత్రమే కాకుండా చుట్టుపక్క ప్రాంతాల వారికీ పరిచయం చేస్తున్నది. వాల్ పోస్టర్లు, కరపత్రికలను స్థానిక గ్రామాల్లో అంటించ డం ద్వారా గ్రామానికి చేరే ప్రవాహం పెరుగుతోంది. భక్తుల ఆహ్వానం -- తను, మన, ధనంతో పాల్గొనాలని కురుమ సంఘ సభ్యులు పిలుపునిచ్చారు. ఆహ్వాన పత్రికలో కురుమ సంఘం సభ్యులు భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి తను, మన, ధనములతో పాల్గొని బీరప్ప స్వామి కృపకు పాత్రు లు కాగలరని" కోరారు. ఈ పండుగ ద్వారా గ్రామ సమాజం పూర్తిగా ఐక్యతతో పాల్గొంటుందని సంఘ నాయకులు చెబుతున్నారు.

# చమురు కంపెనీలకు రాయితీలు.. ప్రజలకు పన్నుల భారాలు.

# ఇందిరమ్మ ఇండ్ల కై పేద ప్రజలకు 58 జీవో పట్టాలు వెంటనే ఇవ్వాలి

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయసారధి.

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (ప్రజాదర్బార్): చమురు కంపెనీలకు రాయితీలు ఇస్తూ పేద ప్రజలకు పన్నుల భారాలు మోడీ ప్రభుత్వం మోపుతున్నారని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి అన్నారు. మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాద్ జిల్లా కౌన్సిల్ సమావేశం సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారధి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ గ్యాస్ పెట్రోల్ ధరలు కేంద్ర ప్రభుత్వం పెంచుతుందన్నారు ఒకవైపు యుద్ధం నడుస్తుంటే గ్యాస్ పెట్రోల్ కొరత ఉందని చమురు కంపెనీలు ఆదాని అంబానీలకు లాభం చేకూర్చడానికి 10 శాతం సుంకాలను తగ్గించి ఆ భారాన్ని ప్రజలపై మోడీ పన్నుల భారం వేస్తున్నాడన్నారు పెట్రో గ్యాస్ లను జిఎస్టి పరిధిలోకి తీసుకురావడం వలన ప్రజలకు పన్నుల భారం తగ్గుతుందన్నారు కానీ మోడీ కార్పొరేట్ లకే లాభం చేకూర్చుడానికి దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలపై పన్నుల భారం మోపుతున్నాడు అన్నారు ఇది సరికాదని దీనిపై రాబోతున్నటువంటి కాలంలో ప్రజలు తిరగబడతారన్నారు ఒకవైపు ట్రంప్ చేతిలో మోడీ కీలుబొమ్మగా మారి నోరు మెదపడం లేదన్నారు శాంతి మార్గంలో యుద్ధాలను ఆపాలన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం కొర్రీలతో అసలైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందించడం లేదన్నారు ప్రజలు గుడిసెలు వేసుకుని ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటుంటే వారికి పట్టాలు లేవు అని నెపంతో ఇందిరమ్మని ఇల్లు అందించడం లేదన్నారు గత ప్రభుత్వం



58 జీవో కింద పట్టాలు ఇస్తామని ఇంతవరకు ఇవ్వడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టాలు ఇవ్వడం లేదని తెలిపారు సుమారు మహబూబాద్ జిల్లా కేంద్రంలో 58 జీవో పట్టాలు రాక 7నుండి 8 వేల మంది ప్రజలు పట్టాల కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు ఈ ప్రభుత్వమైనా పట్టాలు ఇచ్చి వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలన్నారు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న ప్రజల కూడా సకాలంలో బిల్లులు చెల్లించక ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు ఇప్పటికైనా పేదలు వేసుకొని నివాసం ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇల్లు ఇయ్యాలన్నారు ముఖ్యంగా జిల్లా కేంద్రంలో ఇంటి నెంబర్లు యాజమాన్య ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి ప్రజలను ఆదుకోవాలని కోరారు ముఖ్యంగా సిపిఐ బలోపేతానికి కార్యకర్తలంతా కృషి చేయాలని రానున్న ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, బైస స్వామి, మారగాని బాలకృష్ణ, మేక వీరన్న, కేదాసు రమేష్, కృష్ణమూర్తి రమేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# శోభాయాత్రలో

# శాంతి భద్రతలే ప్రధానం:సిపి సాయి చైతన్య

బోధన్, మార్చ్ 31 (ప్రజా దర్బార్): హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న శోభాయాత్రకు సంబంధించి పోలీస్ శాఖ ముందస్తు ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మంగళవారం బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ సమావేశ మందిరంలో ర్యాలీ నిర్వాహకులు, వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, హనుమాన్ జయంతి వేడుకలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. గత సంవత్సరంలో అనుసరించిన మార్గంలోనే ర్యాలీ నిర్వహించుకోవాలని, కొత్త మార్గాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ర్యాలీ సమయంలో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించామని, డ్రోన్ల వినియోగానికి అనుమతి లేదని తెలిపారు. నిర్వాహకులు తప్పనిసరిగా వాలంటీర్లను ఏర్పాటు చేసి వారికి ముందుగానే సూచనలు ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని ఆయన అన్నారు. ఎవరైనా నియమాలు ఉల్లంఘిస్తే



కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏసీపీ పి. శ్రీనివాస్, ఎస్‌హెచ్‌ఓ వెంకట్ నారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, ఇతర పోలీస్ అధికారులు, అలాగే హిందూ ధర్మ ప్రచార మండలి మరియు విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పుష్కర ఘాట్ల పనులలో వేగం పెంచాలి

## అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

బోధన్, మార్చి 31 (ప్రజా దర్బార్): వచ్చే ఏడాది జూలైలో జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రెంజల్ మండలంలోని కందకుర్తి పుష్కర ఘాట్‌ను మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఆమె సందర్శించారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఇటీవలే పుష్కర ఘాట్‌ను సందర్శించిన కలెక్టర్, అప్పట్లో ఇచ్చిన సూచనల మేరకు పనులు ఎంతవరకు పురోగమించాయో పరిశీలించారు. ఘాట్‌కు వెళ్లే మార్గాల్లో రహదారుల మరమ్మతులు, విస్తరణ పనులు, శివాలయం పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలిస్తూ పనులను మరింత వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పుష్కరాల సమయంలోనే కాకుండా సాధారణ రోజుల్లో ను ఈ ప్రాంతానికి భక్తులు పెద్ద ఎత్తున వస్తారని గుర్తుచేసిన కలెక్టర్, పరిశుభ్రతతో పాటు తగిన వసతులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. త్రివేణి సంగమంగా ప్రాధాన్యం కలిగిన ఈ ఘాట్ వద్ద లక్షలాది భక్తులు పుణ్యస్నానాలకు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రవాణా సౌకర్యాలను మెరుగుపరచేందుకు అవసరమైన చోట కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని, వి.వి.ఐ.పీల కోసం హెలిప్యాడ్ ఏర్పాటు



చేయాలని సూచించారు. అదనంగా వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక నివాస గదులు, షామియానాలు వంటి సౌకర్యాలను నాణ్యతతో ఏర్పాటుచేసి గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఘాట్ వద్ద ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కందకుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో రెంజల్ మండల అధికారులతో సమావేశమైన కలెక్టర్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, జనాభా గణన కార్యక్రమాల నిర్వహణపై అధికారులకు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, దేవాదాయ శాఖ అధికారులు, తహసిల్దార్ శ్రవణ్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్థిక భరోసా

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు ప్రతినిధి,మార్చి 31(ప్రజాదర్బార్): ప్రతి మహిళ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మహిళల జీవితాల్లో వెలుగు నింపుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం - ఉత్సవాలు 2026" కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా 29.03.2026 నాటికి 290 కోట్ల ప్రయాణాల ద్వారా సుమారు 10 వేల కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలు ఆదా అయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ములుగు జిల్లాలో ఇప్పటి వరకు 1.90 కోట్ల ప్రయాణాల ద్వారా మహిళలు 133.25 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని స్పష్టం చేశారు. సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం పథకాలను రూపొందిస్తుందని, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా కూలీ పనులు చేసుకునే వారు, మధ్యతరగతి మహిళలు మరియు ఉద్యోగినులు ఎంతో లబ్ధి పొందుతున్నారని కలెక్టర్ అన్నారు. "గతంలో దూర ప్రాంతాల్లో ఉన్న బిడ్డలను చూడాలంటే ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించేవాళ్లమని, ఇప్పుడు రూపాయి ఖర్చు లేకుండా సాఫీగా ప్రయాణం చేస్తున్నామని" ఒక లబ్ధి పొందిన మహిళ




తనతో సంతోషాన్ని పంచుకుందని గుర్తు చేశారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తూ త్వరలోనే సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళా సంఘాల్లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం ఆధార్ కార్డుతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం గర్వకారణమని, దీనివల్ల వేల కోట్ల రూపాయల ఆదా చేసుకోగలిగారని హర్షం వ్యక్తం చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో "ఇందిరా మహిళా శక్తి" పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, ఆర్టీసీ డి.ఎం. రవిచందర్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్

మహాదేవపూర్, ప్రజాదర్బార్ మార్చి 31, మహాదేవపూర్ మండల కేంద్రంలోప్రభుత్వం ద్వారా మహిళలకు ఉచితంగా అందిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్ తోపాటు ఉపసర్పంచ్ శ్రీజ,వార్డ్ సభ్యుల బృందం, సందర్శించడం జరిగింది. అలాగే శిక్షణ పొందుతున్న మహిళలకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, శిక్షణ పొందుతున్న మహిళలకు సర్పంచ్ ఉప సర్పంచ్ భోజనాన్ని వడ్డించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ శిక్షణ పొందుతున్న మహిళలతో,మీకు ఇంక శిక్షణ లో ఏమయినా ఇబ్బందులు, ఎదుర్కొంటున్నారా, శిక్షణ సజావుగా సాగుతుందా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. శిక్షణ కేంద్రాన్ని సర్పంచ్ సందర్శించడంతో, శిక్షణ పొందుతున్న మహిళలు



అలాగే, శిక్షణ ఇస్తున్న ఇన్స్ట్రక్టర్లు ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి

## - పాఠశాలలో అదనపు గదుల ను ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే




జోగులాంబ జిల్లా ప్రతినిధి మార్చ్ 31 (ప్రజా దర్బార్): గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు 27 లక్షల వ్యయంతో నిర్మాణం అయిన అదనపు గదులను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా ఎమ్మెల్యేబండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజర య్యారు.పాఠశాల ప్రిన్సిపల్ ఎమ్మెల్యే కి ఘనంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్యే చేతుల మీదుగా అద నపు గదులను, నూతన ప్రధాన గేటును రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడు తూ..గద్వాల ప్రాంతంలో బాలికల ఉన్నంత పాఠశాల 40 సంవత్సరాలు పైగా కావడం జరిగింది . ఈ పాఠ శాలలోని ఎంతో మంది విద్యార్థులు చదువుకోవడం జరిగింది ప్రస్తుతం వారు వివిధ ప్రభుత్వ రంగాలలో ప్రవేట్ రంగాలలో అత్యంత స్థాయిలో ఉన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గద్వాలలోని ఏకైక ప్రభుత్వ బాలికల ఉన్నంత పాఠశాల అన్నది ప్రతి ఒక్క విద్యార్థిని మంచిగా చదువుకొని భవిష్యత్తులో అత్యంత స్థాయికి ఎదగాలి అదేవిధంగా గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు దూరం ప్రాంతాలకు వెళ్లి చదువుకునే అవసరం లేకుండా గద్వాల లోనే అన్ని రకాల విద్య అవకాశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఈ ప్రాంతంలో సరైన విద్య లేక వెనుకబడిన ప్రాంతంగా పిలవబడేది కానీ నేడు నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి విద్యాపై ప్రత్యేక పెట్టడం జరిగింది ఇటీవలే మెడికల్ లో ఎంబిబిఎస్ సీట్లను ఎనిమిది మంది విద్యార్థులు సాధించడం జరిగింది గద్వాల ప్రాంతం నుండి అదేవిధంగా వివిధ రకాల పోలీస్ టీచర్స్ గవర్నమెంట్ ఎంప్లా యిల లో కూడా విద్యార్థులు ఉద్యోగా లను సాధించడం జరుగుతుంది. గతంలో పోల్చుకుంటే గతం కన్నా ఎప్పుడు విద్యారంగంలో కూడా శాతం పెరగడం జరిగిందని. అదేవి ధంగా విద్యార్థిని విద్యార్థులకు నర్సింగ్ కాలేజీ మెడికల్ కాలేజ్ పారామెడికల్ కాలేజీ కూడా గద్వాల ప్రాంతానికి రావడం జరిగింది ఇప్పటికే ఈ ప్రాంతంలో నర్సింగ్ కాలేజీ మూడు సంవత్స రాలు పూర్తి చేసుకోవడం జరు గుతుంది. పీజీ డిగ్రీ మహిళా డిగ్రీ కాలేజీ గురుకుల కాలేజీ కూడా రావడం జరిగింది అని తెలిపారు.త్వరలోనే గద్వాల నియోజ కవర్గంలోని కే.టి దొడ్డి మండ లంలో సైనిక్ గురుకుల పాఠశాలను మంజూరు కావడం జరిగింది త్వరలోనే భూమి పూజ చేసి పాఠశాలను పనులను ప్రారంభించే విధంగా ప్రభు త్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవి ధంగా కాకులారంలో కూడా ప్రభు త్వ పాఠశాలను త్వర లో భూమి పూజ చేసుకోవడం జరుగుతుంది నవోదయ కూడా మంజూరు. కావడం జరిగింది భవిష్యత్తులో ఈ ప్రాంతంలోని విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లే అవస రం లేకుం డా విద్యకు సంబంధించిన అన్ని రకాల కోర్సు లు విద్యాపరమైన వాటిని ఏర్పాటు చేయడం జరు గుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకోవాలని తెలిపారు.విద్యార్థులు మం చిగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించిన మీ తల్లి దండ్రులకు మీ పాఠశాలకు గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.ప్రతి ఒక్క విద్యార్థికి అడ్వాన్స్ ఆల్ ది బెస్ట్..పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ బాబర్ నాగు లు యాదవ్ రామ లింగేశ్వర కాంబ్లే చంద్రశేఖర్, సులో చనమ్మ, జిల్లా విద్యాధికారి, నాయకులు సాయి శ్యాం రెడ్డి, బంగి సుదర్శన్, వెంకటేశ్వర్ రెడ్డి, ఇలియాస్, ముత్యాల రవి, గోవిందు, రంగారెడ్డి, కిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు , కాంట్రాక్టర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెస్తా:స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి31(ప్రజాదర్బార్) వికారాబాద్ మున్సిపల్ కు అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య ఆద్వర్యంలో మంగళవారం జరిగిన వికారాబాద్ పురపాలక సంఘం వార్షిక బడ్జెట్ సమావేశంలో ఎక్స్ అఫిషియో హోదాలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...ఇటీవల జరిగిన పురపాలక సంఘం ఎన్నికలలో ప్రజల ఆదరణ, అభిమానంతో విజయం సాధించి బాధ్యతలు స్వీకరించిన పాలక కార్యవర్గానికి ముందుగా అభినందనలు తెలిపారు.బడ్జెట్ విషయాలపై అవగాహన కోసం త్వరలోనే ప్రొఫెషనల్స్ తో వార్డు కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయిస్తానన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నేను మంత్రి గా ఉన్నప్పుడు, కేంద్ర మంత్రి, స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి తో మాట్లాడి రూ. 2,300 కోట్లతో వికారాబాద్ పట్టణానికి శాటిలైట్ ప్రాజెక్టు మంజూరు చేయించానని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. దేశంలో మొత్తం ఏడు శాటిలైట్ ప్రాజెక్టులు మంజూరు అయితే అందులో ఇది ఒకటి. అయితే దురదృష్టవశాత్తు ప్రభుత్వాలు మారడంతో ఆ నిధులలో మెజారిటీ రాలేదన్నారు.ఇప్పుడు మన ప్రభుత్వంలో కొడంగల్ కు దీటుగా వికారాబాద్ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని చెప్పారు.మున్సిపాలిటీ లో విలీనమైన గ్రామాలలో అవసరమైన ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయిస్తానని అన్నారు.పట్టణం పరిధిలో అవసరమైన మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జి లను మంజూరు చేయించడానికి రైల్వే శాఖతో ప్రయత్నాలు చేస్తున్నానని అన్నారు.ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్న జంక్షన్లను అభివృద్ధి చేయిస్తానని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ మర్రి చెన్నారెడ్డి నిర్మించిన శివసాగర్ చెరువును పూర్తిగా ఆధునికీకరణ చేయిస్తానని,హైదరాబాద్ ఎన్ టిఆర్ పార్కు తరహాలో ఇక్కడ కూడా పార్కును ఏర్పాటు చేయిస్తానన్నారు.నిధులు తెచ్చి ఇచ్చే బాధ్యత నాది, సక్రమంగా అవసరమైన చోట మాత్రమే ఖర్చు చేయండని అన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి మన వికారాబాద్ ప్రాంతానికి సాగునీరు తీసుకు రావడానికి ప్రాణహిత- చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి పథకాలను తీసుకురావాలని ప్రయత్నం చేశాను. గత ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేసి మన ప్రాంతానికి అన్యాయం చేసింది. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మన ప్రాంతానికి తీసుకురావాలని మళ్ళీ ప్రయత్నాలు చేస్తున్నాను.ఈసారి ఖచ్చితంగా విజయం సాదిస్తాం. ఈ పథకం పూర్తయితే మన వికారాబాద్ పట్టణానికి త్రాగునీటితో పాటుగా నియోజకవర్గంలో సాగునీటి ఇబ్బందులు తొలగుతాయని స్పీకర్ చెప్పారు.టియూ ఎఫ్ ఐ డి సి రూ.60 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఎచ్ ఎండి ఏ నిధులు రూ.270 కోట్లు త్వరలోనే మంజూరు అవుతాయని చెప్పారు.అనంతగిరిని వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే మన ప్రాంతంలోని మూడు వేల మంది యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. పట్టణ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానన్నారు.ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు, మిగిలిన సమయంలో అందరూ మనవాళ్ళే, అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అందరినీ కలుపుకుని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి కట్టుగా పనిచేసి నిధులను సక్రమంగా, సమర్ధవంతంగా ఖర్చు చేసి వికారాబాద్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని,నా వంతుగా మీకు పూర్తి సహకారం ఉంటుందన్నారు. వికారాబాద్ ప్రాంతం అభివృద్ధి నా లక్ష్యం, మర్రి చెన్నారెడ్డి లాగా ఈ ప్రాంతం అభివృద్ధి పై నా ముద్ర ఉండాలని నా కోరిక అని అన్నారు.చిన్న వయసులోనే చైర్మన్ అయిన నా కూతురు గడ్డం అనన్య పై మీ అందరి ఆశీర్వాదం ఉండాలన్నారు.చైర్ పర్సన్ గడ్డం అనన్య గారు మాట్లాడుతూ...వార్డుల సభ్యులు చెప్పిన సమస్యలను అన్నింటినీ వ్యక్తిగతంగా నోట్ చేసుకున్నానని అన్నారు.ప్రతి వార్డులో పర్యటించి కామన్ ప్రాబ్లమ్స్ ను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేద్దామన్నారు. వికారాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ఉమా శంకర్, కమీషనర్ విక్రం సింహా రెడ్డి, వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్,వార్డుల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

# గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు

## ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి:రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు.






ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 31(ప్రజా దర్బార్): బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక ఆహ్లాదక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. ఏప్రిల్ 6న బాసర ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రానున్నందున, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన సమీక్షించారు. ముందుగా పలు నిర్మాణాలు చేపట్టబోయే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పలు నిర్మాణాలకు సంబంధించి శంకుస్థాపనలు చేసే ప్రాంతాలను చూశారు. పనుల ప్రారంభోత్సవాల ఏర్పాటుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఆలయంలో ముఖ్యమంత్రి నిర్వహించు పూజలకు సంబంధించి వివరాలను చర్చించారు. చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. బాసర ఆలయానికి దేశవ్యాప్తంగా ఎంతో చారిత్రాత్మక ప్రశస్తి ఉందని, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యమంత్రి బాసర పర్యటన సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని వివరించారు. బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సకల వసతులను కల్పిస్తామని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్ మరమ్మత్తు, నూతన పుష్కర ఘాట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో పుష్కరాల నిర్వహణకు సంబంధించి వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు స్వయంగా సమీక్షిస్తానని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని అన్నారు. ఆయా శాఖలకు సంబంధించి అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై సంబంధిత ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# పురపాలక సంఘం తొలి బడ్జెట్ సమావేశం




జిన్నారం,మార్చి31,(ప్రజాదర్బార్ ): జిన్నారం పురపాలక సంఘం తొలి బడ్జెట్ సమావేశం మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గౌరవ మున్సిపల్ ఛైర్మన్ జనార్ధన్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ తిరుపతి ఆధ్వర్యంలో పురపాలక సంఘ ప్రత్యేక బడ్జెట్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మున్సిపల్ అభివృద్ధి, నిర్వహణ, మరియు భవిష్యత్తు ప్రణాళికలకు సంబంధించిన అంశాలు చర్చించబడ్డాయి.సభలో ఈ ఏడాది బడ్జెట్ మొత్తాన్ని 15.96 కోట్లు గా ఆమోదించగా, దీనిలో సొంత నిధులు 3.04 కోట్లు మరియు వివిధ కేంద్ర, రాష్ట్ర గ్రాంట్లు 12.92 కోట్లు ఉన్నాయి. బడ్జెట్ కింద ముఖ్యంగా వివిధ రంగాలకు పనుల కేటాయింపులు వివరించబడింది. గ్రీన్ బడ్జెట్ కోసం 30 లక్షలు,సాలరీస్ కోసం 98 లక్షలు,శానిటేషన్ మరియు ఇతర నిర్వహణ ఖర్చులు కోసం 26 లక్షలు,ఇంజనీరింగ్, నీటి సరఫరా కోసం 15 లక్షలుగా నిర్మించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మేనేజర్ మాణిక్యం, మరియు అన్ని కౌన్సిలర్లు హాజరై, ప్రణాళికలపై చర్చించారు. చర్చల్లో ప్రతి వార్డు అభివృద్ధి, స్వచ్ఛంద కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల మెరుగుదల, నీటి సరఫరా, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ముందస్తు బడ్జెట్ ఆమోదం ద్వారా మున్సిపాలిటీకు వివిధ ప్రాజెక్టుల విజయవంతమైన అమలు, నగర అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు త్వరితంగా ప్రారంభించగల అవకాశం కల్పించబడినట్లు అధికారులు తెలిపారు.

# ఏఎస్‌బిఎల్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



హైదరాబాద్, మార్చి 31 (ప్రజా దర్బార్) : శ్రీరామ నవమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఆర్‌టిసి ఎక్స్ రోడ్స్ వద్ద ఏఎస్‌బిఎల్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించినట్లు ఏఎస్‌బిఎల్ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి(సీఈఓ) అజితేష్ కొరుపోలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కోటికి పైగా రామ నామాలను వ్రాసే రికార్డు ప్రయత్నం శ్రీరామునిపై ప్రజలకు ఉన్న ప్రేమ, విశ్వాసాన్ని ప్రతిబింబించిందని అన్నారు. ఈ వేడుకలలో భాగంగా నృత్య ప్రియ కూచిపూడి ప్రదర్శన శాస్త్రీయ సౌందర్యాన్ని అందించిందని తెలిపారు. రామచారి విద్యార్థుల ప్రదర్శనలు మరింత ఆకర్షణను, సాంస్కృతిక వైభవాన్ని జోడించాయన్నారు. భజనలు, రామాయణ నాటిక, గాయని సునీత హృద్యమైన గీతాలాపనలు ఉత్సాహాన్ని తారాస్థాయికి తీసుకువెళ్లాయని చెప్పారు. సంప్రదాయ వేడుకలను ఇలా సమిష్టిగా జరుపుకోవటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా సునీత గానం నిలిచిందని అన్నారు. ప్రముఖులు సుమ కనకాల, ఐశ్వర్య రాజేష్, లాస్య మంజునాథ్, గాలి మహేశ్వరి, నీలి మేఘాలలో, శివ జ్యోతి, హిమజ మల్లారెడ్డి, విష్ణుప్రియ, పూజా వేగేశ్న, నిఖిల్ విజయేంద్ర సింహా, అలేఖ్య, హారిక హాజరైనట్లు తెలిపారు

# సమగ్ర అవగాహనతో ప్రకృతి విపత్తులను జయించాలి:జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 31. సమగ్ర అవగాహన ద్వారా మాత్రమే ప్రకృతి విపత్తులు సంభవిస్తే ప్రజలు తమను తాము కాపాడుకోగలరని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం గణపురం మండలంలోని గన్పూర్ రిజర్వాయర్ లో ఎన్‌డీఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో వరదలు,నీట మునిగితే ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై నిర్వహించిన డెమో కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది వరదలు వంటి విపత్తులు, ప్రజలు ఏదేని ప్రమాదం వల్ల నీటిలో మునగడం చిక్కుకుపోవడం వంటి ప్రమాదాల నుంచి ఎలా కాపాడుకోవాలో డెమో ప్రదర్శించారు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విపత్తులు వంటి విపత్కర సమయాల్లో ఎలా రక్షించుకోవాలో ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్న ఉద్దేశ్యంతో డెమో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అవగాహన కలిగి ఉండటం ద్వారా మాత్రమే మనతో. పాటు ఇతరుల ప్రాణాలను కాపాడొచ్చునని తెలిపారు. వరదల సమయంలో రక్షణ చర్యలను బలోపేతం చేయడానికి స్విమ్మింగ్ క్లబ్బులు ఏర్పాటు చేసి విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు.గతంలో మోరంచపల్లి వాగు ప్రవాహం కారణంగా ప్రజలు, పశువులు ప్రాణాలు కోల్పోయిన ఘటనను గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఎలా అప్రమత్తంగా ఉండాలో ఈ డెమో ద్వారా ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమగ్ర అవగాహన కల్పించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎన్‌డీఆర్‌ఎఫ్ కమాండెంట్ దామోదర సింగ్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీఓ భాస్కర్, సర్పంచ్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్‌ను ‘మహనీయుల మాసం’గా పాటిద్దాం: కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి నాయకులు



అయిజ మార్చి 31 ( ప్రజా దర్బార్):జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మండల కేంద్రంలో ఉత్తనూర్ గ్రామం నందు సామాజిక విప్లవకారులు జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతుల పురస్కరించుకుని ఏప్రిల్ నెలను ‘మహనీయుల మాసం’గా పాటించాలని కెవిపిఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి) జిల్లా కార్యదర్శి జి.రాజు పిలుపునిచ్చారు. మంగళవారం ఉత్తనూరు గ్రామంలో నిర్వహించిన కెవిపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.78 ఏళ్ల స్వతంత్ర భారతంలో నేటికీ కులమత వైశమ్యాలు కొనసాగడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మనుషులందరూ సమానమనే భావనను పెంపొందించేలా ఏప్రిల్ నెల అంతా జిల్లావ్యాప్తంగా కులరహిత సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 11న పూలే, ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతులను ఘనంగా నిర్వహించాలని కోరారు.అనంతరం ఉత్తనూరు గ్రామ కెవిపిఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తోక నాగయ్య, కార్యదర్శిగా జయన్నలు ఎన్నికయ్యారు.

# గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలి

**కామారెడ్డి, 31 మార్చి, ( ప్రజాదర్బార్ ప్రతినిధి ) :**కామారెడ్డి జిల్లా మంగళవారం గ్రామ/వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగం గా గ్రామసభలు, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో గ్రామసభలు/వార్డు సభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏప్రిల్ 2వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు, వార్డు సభలను ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని తెలిపారు. సభలను తెలంగాణ గీతంతో ప్రారంభించి, ప్రారంభ ప్రసంగం అనంతరం ముఖ్యమంత్రి సందేశం వినిపించాలని సూచించారు. సభలలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా రైతు భరోసా, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలని, అర్హులైన వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 2 నుండి ప్రారంభించనున్న ఇందిరమ్మ కుటుంబ జీవితం భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలలో అల్పాహార, మధ్యాహ్న భోజన పథకాల పై ప్రజలకు వివరించాలని తెలిపారు. సాంస్కృతిక




శాఖ ద్వారా కళాకారు లతో ప్రచారం చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లా డుతూ గ్రామసభలు, వార్డు సభలను గ్రూఫ్రాం ప్రకారం కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పథకాల అమలుపై లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించి, వాటి ప్రభావాన్ని అంచనా వేయాలని తెలిపారు. పన్ను వసూళ్లలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సన్మానించాలని ఏప్రిల్ 6 నుండి "హెల్త్ వీక్" నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ గ్రామసభలు, వార్డు సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. సభల ప్రాంగణాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాట్లు , తదితర సదుపాయాలు కల్పించి గ్రామ సభలను విజయవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్ మధుమొహాన్,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయాణ చార్జీలలో రూ.10,000 కోట్ల ఆదాయం ఆదా

## - కలెక్టర్ బి సత్యప్రసాద్

**జగిత్యాల ప్రతినిధి మార్చి 31 (ప్రజా దర్బార్)** మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయాణ చార్జీల్లో 10.000 కోట్ల రూపాయలు ఆదాయం ఆదా అయినట్లు కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు జగిత్యాల నూతన బస్టాండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ. ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా నూతన బస్టాండ్‌లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు



సౌకర్యవంతమైన, భద్రమైన ప్రయాణ సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతిరోజూ ప్రయాణించే కొంత మంది మహిళలకు జిల్లా కలెక్టర్ శాలువాలతో సన్మానం చేసి, బహుమతులు అందించారు. మహిళల భాగస్వామ్యం ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అంబటి బాలేష్ గౌడ్

**దుబ్బాక, మార్చి 31 (ప్రజాదర్బార్)**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దుబ్బాకకు చెందిన అంబటి బాలేష్ గౌడ్ ను మరోసారి నియమిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ఉత్తర్వులు జారీ చేశారు. బాలేష్ గౌడ్ ను రాష్ట్ర పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించడం ఇది మూడోసారి. గతంలో బండి సంజయ్ , తర్వాత కిషన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న సమయంలో కూడా రెండు సార్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేసారు. ప్రస్తుత బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు కూడా మరోసారి కార్యవర్గ సభ్యులుగా నియమించారు. చిన్నప్పటి నుండి ఆర్ఎస్ ఎస్, ఏబీవీపీలలో చురుకుగా పనిచేసిన బాలేష్ గౌడ్ పార్టీలో అంచెలంచలుగా ఎదుగుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్థాయికి చేరుకున్నారు. 2000 సంవత్సరంలో బిజెపి దుబ్బాక పట్టణ అధ్యక్షులుగా పార్టీలో తన ప్రస్థానాన్ని ప్రారంభించి మండల బీజేవైఎం అధ్యక్షులు గా, బిజెపి దుబ్బాక నియోజకవర్గ ప్రచార కార్యదర్శిగా, బిజెపి దుబ్బాక అసెంబ్లీ కన్వీనర్ గా రెండు సార్లు పని చేశారు. తర్వాత బిజెపి ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండు సార్లు, తర్వాత జిల్లాల విభజన అనంతరం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గా పని చేశారు. అనంతరం రెండుసార్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా పని చేసిన బాలేష్




గౌడ్ ను మళ్ళీ మూడోసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా నియమించారు. గత 26 సంవత్సరాలనుండి పార్టీలో భాధ్యతలు లేకుండా ఏనాడూ కూడా లేరు. బాలేష్ గౌడ్ ను రాష్ట్ర పార్టీ గతంలో హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికలకు ఇంచార్జిగా నెలల రోజుల పాటు పంపించింది. తర్వాత నారాయణ ఖేడ్ నియోజకవర్గానికి కూడా పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం కూడా పని చేశారు. గత సంవత్సరం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలకు వేములవాడ నియోజకవర్గానికి ఇంచార్జి గా పని చేసారు. పార్టీ అప్పగించిన పనిని శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తారని బాలేష్ గౌడ్ కు పేరుంది. ఈ సందర్భంగా బాలేష్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో నన్ను మరోసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని రాబోయే 2028 ఎన్నికలలో తెలంగాణా రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని అన్నారు. తనని నియమించిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావుకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.



# మక్త కొత్తగూడెంలో ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న రెవిన్యూ సిబ్బంది

**మ|ప్రజాదర్బార్/ ఆత్మకూర్ ఎస్:**మండల పరిధిలోని మక్త కొత్తగూడెం గ్రామంలో రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని స్థానికులు తాసిల్దార్ కు సమాచారం ఇవ్వగా మంగళవారం జిపిఓ మక్తల్ కొత్తగూడెంలో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకున్నారు. గ్రామంలో ఇసుక అక్రమ రవాణా ఎంతమంది అధికారులకు చెప్పిన ఆపడం లేదని గ్రామస్తుల ఆరోపించారు. రాత్రివేళ సుమారు 20 ట్రాక్టర్లు జెసిబిలతో ఇసుకను ఏటి నుండి తెచ్చి డంప్ చేసి పగటి పూట మోతే మండలం లోని గ్రామాల కు విక్రయిస్తున్నట్లు స్థానికులు మండల స్థాయి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్థానిక అధికారులు స్పందించకపోవడంతో జిల్లా స్థాయి అధికారులకు శాతం ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక తాసిల్దార్ అమిత్ సింగ్ స్థానికులు ఇసుక రవాణాపై సమాచారం ఇవ్వగా తాసిల్దార్ ఆదేశాల మేరకు జిపిఓ సుల్తాన్ పాష మట్ట కొత్తగూడెం గ్రామంలో ఏటి వద్ద సందర్శించడం బోయిన గణేష్ కు




చెందిన ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నాడనీ ఆ ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తెచ్చి కేసు నమోదు చేశామని కలెక్టర్ కు పంపనున్నట్లు తాసిల్దార్ అమీన్ సింగ్ తెలిపారు.క్త కొత్తగూడెంలో ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న రెవిన్యూ సిబ్బంది.

# చట్టాలపై అవగాహన సదస్సు

నూతనకల్ పోలీస్ స్టేషన్ నందు ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు పిటిషన్ ఎలా ఇవ్వాలి, ఎఫ్ఐఆర్, ఎంక్వయిరీ ,కోర్టు సరెండర్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ,ర్యాగింగ్ ,ఈవ్ టీచింగ్, మాదకద్రవ్యాల వాడకం వల్ల అనర్థాలు, ఫోక్సో చట్టం, సైబర్ నేరాలు, ఆన్లైన్ గేమింగ్ పై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు తో పాటు పోలీసు సిబ్బంది మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ,విద్యార్థిని,



విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.పై అవగాహన సదస్సు

# చింతపల్లి పోలీస్ స్టేషన్‌పై ఎస్పీ ఆకస్మిక తనిఖీ

## - శాంతి భద్రతలపై కట్టుదిట్టమైన చర్యలకు ఆదేశాలు

**చింతపల్లి మర్చి 31 ప్రజాదర్బార్** నల్లగొండ జిల్లా చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిస్థితులు, సిబ్బంది పని తీరు, ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. సిబ్బంది పనితీరు, రికార్డులపై సమగ్ర పరిశీలనఈ తనిఖీల్లో దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, నాంపల్లి సీఐ రాజు పాల్గొన్నారు. నమోదైన కేసుల వివరాలు, వాటి దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డులను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యం సహించంకేసుల విచారణలో ఎటువంటి అలసత్వం ఉండకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పెట్రోలింగ్ కట్టుదిట్టం -- రౌడీ షీటర్లపై నిఘాస్టేషన్ పరిధిలో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని, రాత్రి వేళల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. రౌడీ షీటర్లను ప్రతిరోజూ తనిఖీ చేసి నిఘా ఉంచాలని సూచించారు. ప్రజలకు మెరుగైన



సేవలందించాలిప్రజలకు సత్వర సేవలు అందిస్తూ, ప్రతి ఫిర్యాదును స్పందనాత్మకంగా పరిష్కరించాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పౌరుడిని గౌరవంగా స్వీకరించి సేవలు అందించాలని సిబ్బందికి తెలిపారు. భద్రతాభావం పెంపుదలే లక్ష్యంఈ ఆకస్మిక తనిఖీ ద్వారా పోలీస్ శాఖ పనితీరును మెరుగుపరచడమే కాకుండా, ప్రజల్లో భద్రతాభావాన్ని మరింత బలపర్చడమే లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.

# అనుమానాస్పద మరణంపై పూర్తి స్థాయి విచారణ జరపాలి



**చింతపల్లి, మార్చి 31 (ప్రజాదర్బార్ ):**చింతపలి మండల పరిధిలో ఓ వ్యక్తి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడంతో, పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని బాధిత కుటుంబ సభ్యులు అధికారులను కోరుతున్నారు .కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు (వయస్సు సుమారు 38 సంవత్సరాలు) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మార్చి 31వ తేదీ ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో ఇంటి వద్ద నుంచి బయటకు వెళ్లిన ఆయన, కొంతసేపటికే అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ, ఇది సహజ మరణం కాదని పేర్కొన్నారు. మృతుడి శరీరంపై గాయాలు ఉండటంతో పాటు, కొన్ని అనుమానాస్పద



పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టి, అసలు కారణాలను వెలికితీయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా, ఈ ఘటనలో ఎవరి ప్రమేయం ఉన్నా కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు

# మందకృష్ణ మాదిగ వ్యాఖ్యలపై బ్రాహ్మణ సంఘాల ఆగ్రహం

**మేడిపల్లి,మార్చి31(ప్రజా దర్బార్) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ మీడియా సమావేశంలో బ్రాహ్మణ సమాజంపై చేసిన వ్యాఖ్యలను భాగ్యనగర్ అర్చక పురోహిత సంఘం, జయశంకర్ భూపాలపల్లి బ్రాహ్మణ జిల్లా కార్యవర్గం తీవ్రంగా ఖండించాయి. లోక కళ్యాణం కోరే బ్రాహ్మణ వర్గాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన వారు క్రైస్తవ మతంలోకి మారితే వారికి ఉన్న రిజర్వేషన్‌లు రద్దు చేయబడతాయని గుర్తు చేశారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ మందకృష్ణ మాదిగ బ్రాహ్మణులు పూజలు ఎందుకు చేయాలనే ప్రశ్నిస్తూ సమాజంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. మీరు



కుల వ్యవస్థను రద్దు చేయాలని మాట్లాడుతూనే మరోవైపు బ్రాహ్మణ సమాజాన్ని లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం విరుద్ధమని విమర్శించారు. అలాగే రిజర్వేషన్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని కూడా ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బ్రాహ్మణులు నిత్యం సర్వేజనా సుఖినోభవంతు అంటూ లోక కళ్యాణం జరిపించే మాలాంటి సమాజంపై తక్కువ చేసి మాట్లాడటం తగదని తెలిపారు. భవిష్యత్తులో బ్రాహ్మణ సమాజాన్ని కించపరిచే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ అర్చక పురోహిత సంఘం వ్యవస్థాపక చైర్మన్ గట్టు శ్రీనివాసాచార్యులు, అధ్యక్షులు ఆరుట్ల కరుణాకరాచార్యులు, గంగు సత్యం ,రిపుంజయశర్మ,మంగేశ్ శర్మ,కె.వి.ఆర్ శాస్రి,లక్ష్మణాచార్యులు ,రాజేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ నిరసన

**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**ఆశా కార్యకర్తలు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉచిత వైద్యం, నెలకు 18 వేల జీతం ప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు జయమ్మ మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలుగా ఆశా కార్యకర్తలు జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ, నిరసన ప్రదక్షిణ చేపట్టినప్పటికీ నేటి వరకు కూడా ప్రభుత్వం సమస్యను పరిష్కరించకపోవడం దారుణమని అన్నారు. చాలీచాలని వేతనాలతో, కరోనా కష్ట కాలంలో ప్రాణాలను తెగించి ఎంతోమంది రోగులను కాపాడి, జీవితం గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్




రెడ్డి పెద్ద మనసుతో స్పందించి ఆశా కార్యకర్తల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం -ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో

**మల్దకల్ మార్చ్ 31( ప్రజా దర్బార్ ):**జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం చలి వేంద్రాన్ని ప్రారంభించారు. కార్యాలయాలకు వచ్చేప్రజల కోసం వేసవికాలంలో దాహార్తి తీర్చడానికి అధికారులు ప్రతి కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, సూపర్డెంట్ పెద్ద నరసన్న,సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రేణుక,తిరుమలయ్య తదిత రులు పాల్గొన్నారు.




# తార్ రోడ్డును ప్రారంభించిన...

## -గ్రామ సర్పంచ్ వెంకటేష్.


## -గ్రామ ఉపసర్పంచ్ రామన్న.



**మల్దకల్ మార్చ్ 31 ప్రజా దర్బార్** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల్ మంగపేట గ్రామంలో నేడు తారు రోడ్డును ప్రారంభించారు. అనం తరం గ్రామ సర్పంచ్ వెంకటేష్ మాట్లా డుతూ.. మన గ్రామానికి తార్ రోడ్డు పడడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. మరియు ఇంకా ముందు ముందు మన గ్రా మానికి సంబంధించిన పనులు ప్రణాళిక అబద్ధంగా చేస్తామని గ్రామ ప్రజలతో ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ డి.రామన్న, వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు గోవర్ధన్, వీరాంజనే యు లు,వీరన్న, గోవిం దు,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు ఎస్ఐ శేఖర్

**అడవిదేవులపల్లి మార్చి 31 ప్రజా దర్బార్:**పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శేఖర్ అన్నారు. మద్యం మత్తులో బైక్ కి నెంబర్ ప్లేట్ లేకుండా వెళుతున్న బల్నేపల్లి గ్రామానికి చెందిన రామావాత్ నరేష్ (జయసూర్య) అనే యూట్యూబర్, వాహనం నడిపిన బత్తుల అయ్యప్ప లను పోలీస్ లు ఆపారు. మద్యం మత్తులో ఉన్న ఇద్దరు పోలీస్ విధులను అడ్డగించి, దాడికి ప్రయత్నించారు. వారిని మంగళవారం అరెస్ట్ చేసి కోర్టు ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ కి పంపడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఎవ్వరైనా ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేసిన,విధులు అడ్డుకున కేసు నమోదు చేసి,జైలుకి పంపడం జరుగుతుందన్నారు.




# ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహణ

**- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**
**- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలి**
**- గ్రామసభ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సిఎం సమీక్ష**



**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (ప్రజాదర్బార్):** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహించాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ, వార్డుసభల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మహబూబాబాద్ కలెక్టరేట్ నుంచి లిజిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలలో ప్రజలకు అందించే సమాచారం ఒకే తరహాలో ఉండాలని, గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ, మంత్రుల వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశం, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల చేత గ్రామ సభలలో మాట్లాడించాలని అన్నారు. జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత బీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమంతో పాటు, పాలు, రాగి జావా, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం గురించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని అన్నారు. సాంస్కృతిక శాఖ కళాకారులను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. గ్రామాలకు ప్రభుత్వం భారీ ఎత్తున విడుదల చేసిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. సీఎస్ కె.రామకృష్ణా రావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, అదే స్ఫూర్తితో ఏప్రిల్ 2న గ్రామ, వార్డు సభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగుతున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్ లను ఆదేశించారు. గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామసభలో ఉండాలని అన్నారు. గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియ జేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభ తరహాలో మున్సిపాలిటీ వార్డులో సైతం సభలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ, వార్డు సభలలో ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. విడియో కాన్ఫరెన్స్ లో లిజిల్లా కలెక్టర్లి వివరిస్తూ.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గ్రామ సభలను నిర్వహించి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలందరికీ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం తెలిసే విధంగా వార్డు సభలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా



ఏప్రిల్ 2 తేదీన గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని తెలిపారు. గ్రామ, వార్డు సభలు నిర్బహణపై ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ మరియు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం, జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నియమితులైన ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను తప్పనిసరిగా నిర్వహించి, నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రజలందరూ గ్రామ సభలకు హాజరై తమ అభిప్రా యాలు, సమస్యలను వెల్లడించి, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ మధుసూదన రాజు, జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, సి.పి.ఓ శ్రీనివాస రావు, జిల్లా వైద్యాధికారి డా.బి. రవి రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, వ్యవసాయ అధికారి సరిత, పంచాయతీ అధికారి హరిప్రసాద్, విద్యాదికారి రాజేశ్వర్, మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## 20 ఏళ్లుగా నిర్విరామంగా 108 సేవలు

**- 24/7 అత్యవసర సేవలతో ప్రజల మన్ననలు పొందుతున్న 108 సేవలు**



కొండపాక (ప్రజాదర్బార్) మార్చ్ 31:అత్యవసర పరిస్థితి ఏదైనా క్షణాల్లో 108 అంబులెన్సు సేవలు విరామమేరుగని సేవలతో ప్రజల మన్ననలు, ఆపదలో ఉన్నవారికి అపర సంజీవనిగా 108,కోవిడ్ సమయంలో అత్యవసర సేవల్లో అగ్రగామిగా 108, ఆసుపత్రి స్థాయికి సమానంగా 108 అంబులెన్సు వైద్య సేవలు,సుశిక్షితులైన పారామెడికల్ సిబ్బందితో వైద్య సేవలు విధి నిర్వహణలో నిరంతరం అత్యవసర వైద్యసేవలను అందిస్తు ప్రజల మెప్పు పొందుతున్నారు. అత్యవసర వేళల్లో ప్రమాదాలు జరిగినపుడు సమాచారం అందుకున్న వెంటనే సంఘటన ప్రదేశానికి చేరుకొని సకాలంలో వైద్య సేవలు అందిస్తున్న "108" అంబులెన్సు సిబ్బందినీ ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా ప్రశంసిస్తున్నారు. జీవీకే ఈ.ఎమ్.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ – "108" అంబులెన్సు అత్యవసర సేవలు,కొండపాక "108" వాహనం లో ఇద్దరు మెడికల్ టెక్నీషియన్స్ వున్నారు. మెడికల్ టెక్నీషియన్: మహేందర్ బైండ్ల, మెడికాయల లక్ష్మణ్,మెడికల్ టెక్నీషియన్ మహేందర్ బైండ్ల...గత 17 సంవత్సరాలు గా "108" లో విధులు నిర్వహిస్తు వివిధ రకాల ప్రమాదలా బారిన పడిన వారిని కాపాడి మరియు వివిధ రకాల సందర్భలలో గర్భినులకి అంబులెన్సు లోనే సుఖ ప్రసవం చేసి తల్లి మరియు బిడ్డలను కాపాడటం జరిగింది.అవార్డులు : 2012 లో అప్పటి భారీ నీటి పారుదల శాఖ మంత్రి గీతరెడ్డి చేతులమీదుగా బెస్ట్ మెడికల్ టెక్నీషియన్ అవార్డు అందుకున్నాడు. మరియు 2013 నుండి 2020 వరకు వరుసగా జిల్లా కలెక్టరులు దినకర్ బాబు, రోనాల్డ్ రసూ, వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా మరియు రాష్ట్రస్తాయి లో ఉత్తమ మెడికల్ టెక్నీషియన్ అవార్డ్స్ అందుకోవటం జరిగింది .2022వ సంవత్సరలో జాతీయ స్థాయి లో ఉత్తమ మెడికల్ టెక్నీ షియన్ అవార్డును కూడా తీసుకోవటం జరిగింది. 2023వ సంవత్సరంలో ఆపస్మరక పరిస్థితి కి వెళ్లిన వ్యక్తికి "సిపిర్ " చేసి ప్రాణాలు కాపాడినందుకు అప్పటి తెలంగాణ రాష్ట్రఆరోగ్య శాఖ మంత్రివర్యులు హరీష్ రావు చేతులమీదుగా కూడా అవార్డులు తీసుకోవటం జరిగింది.2024 సంవత్సరం ఆగస్ట్ 15 నాడు సిద్దిపేట జిల్లా తరపున ఉత్తమ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ అవార్డును తెలంగాణా రాష్ట్ర బీసీ మరియు ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా మరియు సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనో చౌదరి , అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్, సిద్దిపేట జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధ సమక్షంలో ఈ అవార్డు ను తీసుకోవటం జరిగింది.మెడికల్ టెక్నీషియన్, లక్ష్మణ్ "108" అంబులెన్సు సర్వీస్ లో వన్ ఇయర్ నుండి పని చేస్తున్నానటు , ప్రమాదలా బారిన పడిన వారిని కాపాడటం అదృష్టం గా భావిస్తున్నానటు తెలియజేయడం జరిగింది.ప్రజలు అందరు కూడా ఈ "108" అంబులెన్సు సేవలను తప్పకుండా వినియోగించుకోవాలని మరియు రాబోయే వేసవి కాలంలో వడ దెబ్బ తగలకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని మరియు ఎటువంటి అత్యవసర పరిస్థితి వున్నా నిర్లక్ష్యం చేయకుండా అంబులెన్సు సేవలను వినియోగించుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా "108" ప్రోగ్రాం మేనేజర్ సంపత్ సూచించారు.



## ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి...

**-ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్..**

**ఉట్నూర్, ప్రజాదర్బార్ మార్చ్ 31:** గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని వారికి అర్థమయ్యే రీతిలో విద్య భోదించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ ఉపాధ్యాయులను ఆదేశించారు.మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని చించుఘాట్, వన్వాట్ గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు స్టార్ ఫిఫ్టీ కళాశాల ను ప్రాజెక్ట్ అధికారి సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇష్ట గోష్టితో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయా సమయానికి భోజనాన్ని అందిస్తున్నారా మెనూ ప్రకారంగా అందిస్తున్నారా భోజనాలు రుచికరంగా ఉన్నాయా అని తెలుసుకొని క్లాస్ రూమ్ లో విద్యార్థులతో ముచ్చటించి వారికి పాటలను బోధించారు విద్యార్థులకు వండిన ఆహారాన్ని రుచిని ఆస్వాదించారు, అలాగే కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు ,ఐటీడీఏ పల్స్ యాప్ పనితరుపై ఆరా తీశారు, పదవ తరగతి విద్యార్థులకు 100% ఉతిర్ణత వచ్చే విధంగా చదివిపించాలని ఉపధ్యాయులకు తెలిపారు, పల్స్ యాప్ పై ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టిలోకి తీసుకురావాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు వార్డెన్, ప్రిన్సిపల్కు, కామటీ, వంట పని వారు, శానిటరీ మరియు మల్టీపర్పస్ వర్కర్లు కు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉ



ండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు పనిచేసే వర్కర్లు సమయానికి లేనందున వారిపై అగ్రం వ్యక్తం చేసి సోకాసు నోటీసు జారీ చేయమని ఆదేశించారు, స్టార్ ఫిఫ్టీ కళాశాలలో సెకండ్ ఇయర్ ఎంపీసీ బైపీసీ విద్యార్థులతో ముచ్చటించి వారి నోట్సు్ను పరిశీలించి సిలబస్ మరియు పరీక్షల తేదీలను వివరాలను కనుగొన్నారు మరియు ఉన్నత విద్యా అభ్యసించుటకు కొన్ని సూచనలు చేస్తూ ఐఐటీలో ఏ కోర్సు మరియు ఏ కళాశాల ఎంచుకుంటున్నారు అని విద్యార్థులను ఆరా తీశారు, వారికి తగిన కళాశాలలో ఎంచుకోవాల్సిందిగా తెలిపారు, ఫస్ట్ ఇయర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం మరింత కృషి పడి చదివి వచ్చే విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలను సాధించాలని తెలిపారు,ఈ కార్యక్రమాలలో ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను తప్పక నెరవేరుస్తాం

**- తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**





**వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి 31(ప్రజాదర్బార్)**ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు, మేనిఫెస్టోలో పెట్టిన హామీలను మెజారిటీగా అమలు చేస్తున్నామని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.మంగళవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో 10 వేల కోట్ల ప్రయాణ చార్జీల ఆదా కార్యక్రమంలో భాగంగా సభాపతి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... జిల్లాలో మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా 2 కోట్ల 4 లక్షల వ్యయంతో కూడిన 6 కోట్ల 21 లక్షల మహిళలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. అదేవిధంగా సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు ఇస్తున్నట్లు స్పీకర్ తెలిపారు.అదేవిధంగా స్వంత ఇళ్ళు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అవుతున్నాయని తెలిపారు.రేషన్ కార్డుల మంజూరు, సన్న బియ్యం పంపిణీ, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.కానీ గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన మహిళలకు నెలకు 2,500 రూపాయల ఆర్థిక సహాయం, స్కూటీ, తులం బంగారం ఇవ్వలేక పోతున్నామని , ఆర్థిక పరిస్థితులు మెరుగైన తరువాత త్వరలోనే ఈ హామీలను కూడా అమలు చేస్తామని ఆయన అన్నారు.ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళలకు పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.మహిళలకు అన్ని విధాలుగా భరోసా ఇస్తున్న ప్రజా ప్రభుత్వానికి అందరూ అండగా ఉండాలని స్పీకర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ఆర్టిఏ మెంబర్ జాఫర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ రాకేష్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జానకీ, ఆర్టీసీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి : డిఎస్పీ సతీష్ కుమార్

**పాల్వంచ ప్రజాదర్బార్ మార్చి 31:**పాల్వంచ డీఎస్పీ కార్యాలయంలో లో పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరైవ్-ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా, రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎరైవ్ -ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు పాల్వంచలోని డీఎస్పీ కార్యాలయంలో పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, మరియు ప్రజా రవాణా, వస్తు రవాణా చేసే డ్రైవర్లు సుమారు 200 కు పైగా డ్రైవర్లు పాల్గొన్నారు,ఈ సందర్భంగా డిఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను



ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై తోట నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## మల్కాజిగిరి కమీషనరేట్ పనులను పరిశీలించిన కమిషనర్ అవినాష్ మహంతి

**మేడిపల్లి,మార్చి31(ప్రజా దర్బార్) :** మేడ్చల్ జిల్లా మేడిపల్లిలో నిర్మాణంలో ఉన్న మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ భవనాన్ని మంగళవారం కమిషనర్ అవినాష్ మహంతి సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు.నిర్మాణ పనులు వేగంగా నాణ్యతతో కొనసాగాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణంలో వినియోగిస్తున్న సామగ్రి భద్రతా ప్రమాణాలు, సౌకర్యాల ఏర్పాటుపై కమిషనర్ సమీక్ష నిర్వహించారు.భవిష్యత్తులో కమిషనరేట్ కార్యాలయం ప్రజలకు సౌకర్యవంతంగా ఆధునిక సదుపాయాలతో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పోలీసు పరిపాలన మరింత సమర్థవంతంగా ఉండేందుకు కమిషనరేట్ భవనం కీలక పాత్ర



పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీసిపిలు,మేడిపల్లి ఏసిపి మోహన్ కుమార్,సీఐ చింత శంకరయ్య,ఇంజినీరింగ్ అదికారులు,సిబ్బంది,కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## మెట్పల్లి తహసిల్దార్ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష స్వాములకు అన్నదానం

**జగిత్యాల ప్రతినిధి మార్చి 31 (ప్రజా దర్బార్)** జగిత్యాల జిల్లా మెట్పల్లి లో మంగళవారం రోజున ఎస్సారెస్పీ క్యాంపులో గల కోదండ రామాలయంలో తహసిల్దార్ నీత మేడం ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష స్వాములకు బిక్ష (అన్నదానం) నిర్వహించారు ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# మహిళా సంక్షేమానికి పెద్దపీట ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్.
ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం బాన్సువాడ ఆర్టీసీ బస్ స్టాండ్ లో బాన్సువాడ డిపో మేనేజర్ రవి కుమార్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరైనా రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి.
ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా 2023 డిసెంబర్ 09 తేదీన ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలో ఉచితంగా ప్రయాణించిన మహిళా ప్రయాణికులు సుమారుగా 290 కోట్లు కాగా ప్రయాణికులు ఆదా చేసుకున్న మొత్తం 10,000 కోట్ల రూపాయలు



అన్నారు. మహిళల సాధికారత కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం గ్యాస్ సిలిండర్ వంటి కార్యక్రమలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఖలేక్, మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్, సొసైటీ మాజీ ఛైర్మన్ ఎర్వాల కృష్ణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కాసుల రోహిత్, ఎజాజ్, ఆర్టీసీ సూపరింటెండెంట్ బసంత్, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ ల రద్దుకై రేపు దేశవ్యాప్త"కార్మిక బ్లాక్ డే"

### -పి.సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి
### - ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర కి బ్లాక్ డే నోటిస్ అందజేసిన ఆసుపత్రి కార్మికులు.

మహబూబ్‌నగర్. మార్చి31(ప్రజాదర్బార్): కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని కార్మిక వర్గానికి గొడ్డలిపెట్టుగా మారిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకు డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 1న దేశవ్యాప్త కార్మిక బ్లాక్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు. కార్మికులను యాజమాన్యాలకు బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తెస్తున్న కేంద్ర తీరును నిరసిస్తూ కార్మిక బ్లాక్ డేలో పాలుపంచుకొనే నోటిసును తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రంగా అజ్మీర కి పారిశుద్ధ్య ,సెక్యూరిటీ, పేషంట్ కేర్ కార్మికులు ఆయన చాంబర్ లో అందజేశారు. అనంతరం కార్మికుల సమస్యలపై ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రంగా అజ్మీర గారి నేతృత్వంలో సాయి సెక్యూరిటీ ఏజెంట్ సర్వీసెస్ నిర్వాహకులు ఏఐటియుసి మెడికల్ కాంట్రాక్ట్ యూనియన్ నేతలు కార్మికులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలపై చర్చించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:- కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ కాలం నుండి కార్మిక వర్గం అనేక త్యాగాలు చేసే సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడులుగా నరేంద్ర మోడీ సర్కార్ తీసుకువచ్చారని దీనితో కార్మిక వర్గం అనేక హక్కులు



కోల్పోవడమే కాకుండా బానిసత్వానికి గురయ్యే విధంగా 12 గంటల పని విధానం తీసుకు వస్తున్నారని మండిపడ్డారు. లేబర్ కోడ్లపై ఇప్పటికి అనేక పర్యాయాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు నిరసనలు ఆందోళనలు పెళ్ళుబిక్కిన దొడ్డి దారిన లేబర్ కోడ్ లను తీసుకొచ్చారని ఆ లేబర్ కోడ్ లను ఏప్రిల్ ఒకటి నుండి దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. లేబర్ కోడ్ ల వల్ల కార్మిక వర్గానికి ఎలాంటి ప్రయోజనాలు లేవని అరకొర అమలవుతున్న కార్మిక హక్కులను కూడా కాలరాయబడుతున్నాయని అన్నారు. తక్షణమే లేబర్ కోడ్ ల అమలు ఆపాలని డిమాండ్ చేశారు. కార్మిక బ్లాక్ డేలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ నిర్వాహకులు రాఘవేందర్,ఆసుపత్రి బ్రాంచ్ ఏఐటియుసి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రంగన్న,నేతలు కార్మికులు మొగులయ్య, బాలకోటి,చెన్నయ్య, రాఘవేందర్,నైసన్,అంజి, యాదయ్య, మన్యం, వెంకటన్న,బాలరాజ్, మున్నా,అంజిలయ్య, గంగాధర్,శంకర్,శ్రీను, పద్మ,అంజమ్మ,సునీత,ఇందిరా,కవిత,లక్ష్మమ్మ, జ్యోతి,లక్ష్మి,శైలజ, మమత,మంగమ్మ, మంజుల,గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్ పేట్ మండల ఎంపీడీవో ఆల్బర్ట్‌కు ఘన వీడ్కోలు.



పెంచికల్ పేట్,ప్రజాదర్బార్ : పెంచికల్ పేట్ మండల ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఆల్బర్ట్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా మండల కార్యాలయంలో సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఆల్బర్ట్ సేవలను కొనియాడుతూ, ఆయన చేసిన పనులను స్మరించుకున్నారు. పదవీ కాలంలోమండల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని ప్రశంసించారు. అనంతరం ఆల్బర్ట్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,ప్రజాప్రతినిధులు,సిబ్బంది ఆయన భవిష్యత్తు జీవితానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిజాయితీపరులకు వెన్నుదన్ను: ఎమ్మెల్యే దొంతి



దుగ్గొండి(ప్రజాదర్బార్)31మార్చి: మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సమ్మక్క నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అర్హులకు సత్వరమే న్యాయం చేయాలని దిశానిర్దేశం చేశారు. నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. నీతిగా పనిచేసే అధికారులకు తన సహకారం నిరంతరం ఉంటుందని, విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని ధైర్యం చెప్పారు.

# హనుమాన్ జయంతి వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి



### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి మార్చ్ 31, ( ప్రజా దర్బార్ జిల్లా ప్రతినిధి )
జిల్లా కేంద్రంలో ఈనెల రెండవ తేదీ గురువారం నిర్వహించే హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రలు పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే జయంతి ర్యాలీ రూట్ మ్యాప్ మార్గాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. భద్రతా చర్యలపై జిల్లా సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు చేశారు. ర్యాలీ సజావుగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులతో చర్చించి పలు కీలక సూచనలు చేశారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ర్యాలీ సాగే రూట్ మ్యాప్‌ను పరిశీలించిన వారు, మార్గంలోని ప్రధాన కూడళ్ల ను సందర్శించి ట్రాఫిక్ నియంతరణ బందోబస్తు ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు.
అనంతరం ర్యాలీ నిర్వహణ ప్రతినిధులతో కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వేడుకలను క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ లు మాట్లాడుతూ, పట్టణంలోని ముఖ్య మా ర్గాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలు , సీసీ టీవీల ద్వారా నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు.
ఇతరులకు ఇబ్బంది కలగకుండా భక్తులు, నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించి ఈ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఖూా, ఎస్.హెచ్.ఓ నరహరి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూధన్ , ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యాధికారికి ఘనంగా వీడ్కోలు...

దండేపల్లి, మార్చి 31(ప్రజా దర్బార్) : దండేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సతీష్ ఉన్నత చదువుల నిమిత్తం వెళ్తున్న సందర్భంగా మంగళవారం ఆరోగ్య కేంద్ర ఆవరణలో సిబ్బంది ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంతో భావోద్వేగభరితంగా సాగింది. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడిన సహచరులు గత కొంతకాలంగా మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిరంతరం వైద్య సేవలు అందించిన డాక్టర్‌ను తోటి సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రశంసించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజల పట్ల వారు చూపిన చొరవ, అత్యవసర సమయాల్లో స్పందించే తీరు మరువలేనిదని వారు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా వైద్యాధికారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఉన్నత విద్యను అభ్యసించి, భవిష్యత్తులో మరిన్ని మెరుగైన వైద్య సేవలతో సమాజానికి ఉపయోగప డాలని సిబ్బంది ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తన పదవి కాలంలో తనకు సహకరించిన



సిబ్బందికి వైద్యాధికారి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర రాజేశ్వర్ నాయక్,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీలత రెడ్డి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే (హెచ్ 143) కి తిరుగులేదు, ఎవరు పోటీరారు







-రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పర శేఖర్ సాగర్.
- నూతన నియోజకవర్గ తెంజు అధ్యక్షుడిగా వరికుప్పల అశోక్.
- టీయూడబ్ల్యూజే జనరల్ సెక్రటరీగా మోలుగు శ్రీనివాస్ ఎకగ్రీవ ఎన్నిక.

*ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి31: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైష్ణవి గార్డెన్ లో టీయూడబ్ల్యూజే (హెచ్ 143) ఇబ్రహీంపట్నం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి గాదం రమేష్ లు హాజరయ్యారు. ముందుగా నూతన నియోజకవర్గ తెంజు అధ్యక్షుడిగా వరికుప్పల అశోక్ ను, టీయూడబ్ల్యూజే జనరల్ సెక్రటరీగా మోలుగు శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...*
జర్నలిస్టులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కూడా అప్పుడున్నటువంటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ అప్పటి 10జిల్లాలలో రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి టియుడబ్ల్యూజే జర్నలిస్టుల పాత్రని నెంబర్ వన్ స్థానం ఉందని, అప్పటి మొదటి ప్రభుత్వం కేసీఆర్ యొక్క ప్రభుత్వం ప్రభుత్వం పాలకులు కొద్దిసేపు పక్క పెడితే మన హక్కుగా మనం ఒక ట్రేడ్ యూనియన్ విధానంలో మనకు ఉన్నటువంటి పరిధిలో పోరాటం చేసి ఆ ప్రభుత్వం మీద స్నేహపూర్వకమైనటువంటి సంప్రదింపులు కావచ్చు లేదంటే తేడా వచ్చినప్పుడు కేసీఆర్ యొక్క ప్రభుత్వంలో కూడా తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టులు ఉవ్వెత్తున ఉద్యమానికి రెడీ అవుతున్నమని చెప్పేసి ఒక ఆందోళన కార్యక్రమం తీసుకుంటే 24 గంటలలో హక్కుల సాధన కోసం మన యూనియన్ పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించింది. మన యూనియన్ మొదటి నుంచి కూడా పోరాటం కొనసాగిస్తూ వచ్చింది. జర్నలిస్ట్ ల కుటుంబలకు నాణ్యమైన విద్యను, నాణ్యమైన వైద్యాన్ని పొందారు. ఈ విషయం ఇతర యూనియన్ వాళ్లు మననం చేసుకోవాలి అన్నారు.
ఎలక్ట్రానిక్ మీడియాకు, ప్రింట్ మీడియాలో కూడా కేటగిరి వయసుగా బిగ్ పేపర్స్ లేదంటే మీడియం స్మాల్ అని విభజన చేసి సర్కులేషన్ ను బట్టి దాని యొక్క విధానాన్ని విధివిధానాలు పర్ఫెక్ట్‌గా అప్పుడున్న టువంటి అక్రిడేషన్ కమిటీ చైర్మన్ అల్లం నారాయణ కృషి చేశారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి వాళ్ళ యొక్క పత్రికలకు, వారి యొక్క ఛానల్ లకు రేటింగ్ పెంచుకుంటున్నారు. రాజ్యాంగబద్ధమై నటువంటి హోదాలో బాధ్యత కలిగినటువంటి ఒక నాయకుడు ఒక యూనియన్ నాయకులను చెప్పుకుంటూ తన యూనియన్ నాయకులను పక్కన కూర్చోబెట్టుకుని మీరు స్వప్రయోజనాలకు ఇచ్చేటువంటి ప్రాధాన్యత జర్నలిస్టు నాయకునిగా మీడియాకు చైర్మన్ గా ఈ ప్రభుత్వంలో కీలకమైనటువంటి ఒక క్యాబినెట్ హోదాలో ఉన్నటువంటి నాయకుడిగా మీరు ఏం చేశారో చెప్పండి అన్నారు.
అల్లం నారాయణ టియుడబ్ల్యూ యూనియన్ జర్నలిస్టులకు ప్రాధాన్యత వచ్చిందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇవ్వాల్సిందె అని ప్రభుత్వానికి చెప్తే మొట్టమొదటి ప్రభుత్వం 100 కోట్ల రూపాయల బడ్జెట్ ప్రకటన చేసి 42 కోట్ల రూపాయల నిధులను విడుదల చరిత్ర ఈ యూనియన్ ఇది అన్నారు. 250 జీఓకు వ్యతిరేకంగా డిసెంబర్ 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిచ్చి వేలాది మంది జర్నలిస్టులు రోడ్డు మీదకు వచ్చి జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో కలెక్టర్లకు మెమొరండం ఇస్తే తప్పని పరిస్థితులలో దిగి వచ్చినటువంటి ప్రభుత్వము ఐ.ఎన్.పి.ఆర్ ఏదైతే అధికారులు సమాచార శాఖ మంత్రి యొక్క ఆదేశానుసారం దిగివచ్చి ఆ జీవోను మళ్లి మార్పులు చేశారో అందరికీ తెలుసు అన్నారు. టీయూడబ్ల్యూజే (హెచ్ 143) కు తిరుగులేదు, మాకు పోటీ ఎవరూ లేరు, వాళ్ళు మాతో పాటు ఎవడు సాటి రాడు. మెజారిటీ జర్నలిస్టులు ఇబ్రహీంపట్నంలో మన యూనియన్ సభ్యులుగా ఉన్నారు. జర్నలిస్ట్ లకు ఏ ఆపద వచ్చిన అర్ధరాత్రి రెండు గంటలకు సమాచారం అందించిన ఎక్కడ ఆపద ఉన్నది అంటే అక్కడ వాలిపోయేటువంటి నాయకులుగా అందరిలో అందరి సంక్షేమం కోసం మన భవిష్యత్తు కోసం పనిచేయడానికి త్యాగంతో కూడుకున్నటువంటి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తులు మాత్రమే వాళ్లకు మాత్రం మన దగ్గర అవకాశం ఉంటుంది అలాంటి ఆలోచనలు వున్నది ఇప్పుడు కూడా ఎవరైనా కూడా వెళ్ళిపోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిరుదు చందర్, జిల్లా కోశాధికారి పి.వెంకటేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి పల్లె వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు రాఘవేంద్ర చారి, జిల్లా సహాయ కార్యదర్శులు దెంది హరికృష్ణ రెడ్డి, చెరుకూరి మహేందర్, చెరుకూరి రాజు, సీనియర్ జర్నలిస్టులు ఆర్ కే.యాదవ్, హనుమంతు సుదర్శన్, సురమోని బాబు, చెరుకూరి మల్లేష్, సంతోష్, సురేష్, వెంకటేష్, రాజు, భూ చక్రం గౌడ్, గోవర్ధన్, మహేష్ చారీ, విజేయ్, గిరి, నరేందర్ రెడ్డి, నరేందర్, కిషన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల సంత వేలం పాట దక్కించు కున్న... నక్కా.రామకృష్ణ

### ఇరవై ఐదు లక్షల అరవై వేల రూపా యలకే పశువుల వేలం పాట..

చర్ల మార్చి 31 ప్రజా దర్బార్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయి తీ ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు అధ్యక్షతన జరిగిన వేలంపాటలో పంచా యతీ కార్యదర్శి టి.సురేష్ పశువుల వేలం పాటను గత వారంలో జరిగిన పశువుల సంత వేలంపాటలో 25 లక్షల అరవై వేల రూపాయలకు వాయిదా పడ్డ పాట దగ్గర నుండి తిరిగి ప్రారంభించారు. మంగళవారం జరిగిన పశువుల వేలం పాటలో సుమారు రెండు గంటలపాటు కొనసాగిన వేలం పాటలలో పోటీదారులు ఎవరూ రాకపోవడంతో చివరికి నక్క రామకృష్ణకు 25 లక్షల అరవై వేల రూపాయలకే పాటను కొట్టేశారు. ఈ పశువుల వేలంపాట నాలుగు సార్లు వాయిదా పడుతూ వస్తూ ఐదవ సారి జరిగిన వేలంపాటలు 25 లక్షల 60000 కు పశువుల సంత వేలం పాటను ఇచ్చేశారు. ఈ పశువుల సంత వేలం పాటలో సుమారు పంతొమ్మిది మంది డిపాజిట్లు కట్టి పాటలు పాల్గొ న్నప్పటి ఎవరు పోటీ పడకపోవ డంతో భద్రాచలం డివిజన్ పంచాయతీ అధికారులు ఆదేశాల మేర కు పశువుల పాటను కొట్టేసామని పం చాయతీ కార్యదర్శి టి సురేష్ తెలిపారు.



పాటదారుడు వేలం పాట పాడిన 25 లక్షల అరవై వేల రూపాయల్లో 80% అమౌంట్ 24 గంటలు దాటకముందే మూడు పోస్ట్ ట్రైడ్ చెక్కులు,అగ్రిమెంట్ చేస్తేనే ఈ పాటకు అర్హుడౌ వుతారని,ఒకవేళ మొదటి పాటదారుడు 80% అమౌంట్ చెల్లించని పాటల పోటీలో ఉన్న రెండవ పాటదారుడికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ పశువుల సంత వేలంపాటలో పంచాయతీ ఉపసర్పంచ్, కాపుల కృష్ణార్జున, పంచాయతీ కార్యదర్శి టి సురేష్, గ్రామస్తులు పాఠశాలలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులుగా పుట్ట రామ్ రెడ్డి

### మండల ప్రధాన కార్యదర్శిగా మోక్తాల శేఖర్



వెల్దండ: మార్చి 31 (ప్రజాదర్బార్ )మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మంగళవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన ఎవి ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సమా వేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ కమిటీని ఏర్పా టు చేశారు. బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్య క్షులుగా పుట్ట రాంరెడ్డి, కార్యనిర్వాహ అధ్యక్షు లుగా వెంకటయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శిగా మొక్తాల శేఖర్ లను ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షు లుగా జోగయ్య,గండి కోట రాజు,రమేష్ గౌడ్, వెంకటయ్య,అధికార ప్రతినిధి గా నిరంజన్ ప్ర చార కార్యదర్శి యాదగిరి,కార్యదర్శులు గా కొండల్,అంజయ్య,హను మంతు నాయక్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆహార సంస్థ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్,మాజీ జడ్పీటీసీ విజిత రెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం



యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 31(ప్రజాదర్బార్)
తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచు శివరాత్రి లావణ్య జహంగీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు, ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముంద స్తుగా టీకాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల పశు వైద్యధికారులు ఉప సర్పంచ్ గోనే జహంగీర్, వార్డ్ సభ్యులు, గ్రామస్థులు పోతారాజు మహేష్, పోదరాజు గణేష్, గురల స్వామి పాల్గొన్నారు

# బొంబాయిగూడలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**పెంచికల్‌పేట్,ప్రజాదర్బార్:** గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని గ్రామ సర్పంచ్ పొట్టే ఉమా మహేష్ తెలిపారు. సిర్పూర్ ఎమ్మెల్యేపాల్వాయి హరీష్ బాబు సహకారంతో పెంచికల్‌పేట్ మండలం బొంబాయిగూడ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని అన్నారు. గ్రామ అభివృద్ధికి ఇలాంటి పనులు మరింత దోహదం చేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాగిడి రఘునాథ్, వార్డ్ మెంబర్లు నవీన్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సంఘం నందు సర్వసభ్య సమావేశం



మేళ్లచెరువు మార్చి 31 ప్రజా దర్బార్ మేళ్లచెరువు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మేళ్లచెరు వు సర్వసభ సమావేశం సంఘ కార్యదర్శి గుమ్మిత వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు
ఈ సర్వసభ్య సమావేశంలో సంఘ సభ్యులకు రైతులకు వ్యవసా య యాంత్రీకరణ పథకం కింద డ్రోన్ పథకం అమలుపరచుట జన ఔషధ కేంద్రం ప్రచారం చేయుట, పురుగుమందులు వ్యాపారం చేయుటకు నిర్ణయించ అయినది. ఈ సమావే శంలో కర్నాటి లక్ష్మీనరసింహారెడ్డి, వారం పిచ్చయ్య , కాకునూరి భాస్కర్ రెడ్డి , మల్ రెడ్డి నరసిం హారెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Wednesday, April,1 , 2026

# బడ్జెట్ సమావేశాలు తుతు మంత్రంగా నిర్వహించారు

## – బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్



హైదరాబాద్, ప్రజా దర్బార్ :తెలంగాణ బడ్జెట్ సమావేశాలను తు తు మంత్రంగా నిర్వహించారని బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ మంత్రులు సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఎగతాళి చేశారు .ఇందుకేనా తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంది అని ప్రజలు బాధపడుతున్నారు .

జాతీయ గేయాన్ని అవమాన పరిచిన వ్యక్తులను డిస్క్వాలిఫైడ్ చేయకుండా ప్యానెల్ స్పీకర్ గా కూర్చోబెట్టారు .ఇది దేశానికి అవమానం.రైతు సమస్యలపై బీజేపీ చర్చకు పట్టుబట్టింది .అయిన ప్రభుత్వం సమాధానం దాటేసింది .బడ్జెట్ లో సగటు ఆదాయం కాదు సగటు అప్పు కూడా చెప్పాలి.కాగ్ రిపోర్ట్ ప్రతి విషయంలో ప్రభుత్వాన్ని తప్పు బట్టింది .ఎస్సీ, ఎస్టీ లకు నిధులు కేటాయించి ఖర్చు పెట్టనందుకు రాష్ట్ర ప్రభుత్వం పై అట్రాసిటీ కేసులు పెట్టాలి.ఎన్నికలు జరిగిన రాష్ట్రాలకు తెలంగాణ ప్రభుత్వం డబ్బుల సంచులు ఇస్తుంది .అంతే తప్ప రాష్ట్రానికి ఉన్న అప్పులు, చిన్న బిల్లులు చెల్లించడంచడం లేదు.శాసనసభలో మా గొంతు నొక్కారు.ప్రశ్నించకుండా మమ్మల్ని ప్రభుత్వం కట్టడి చేశారు .స్పీకర్ అవకాశం ఇచ్చిన నలుగురు, నలుగురు మంత్రులు మాపై ఎదురుదాడి చేశారు .జాతీయ కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎం ల తయారైంది .బి ఆర్ ఎస్ మాదిరిగానే రాష్ట్రాన్ని దోచుకునే ప్రయత్నం చేస్తోన్న కాంగ్రెస్ మూటలు తెస్తారనే తెలంగాణ నేతలను కేరళ ఇచార్జీలుగా పెట్టారు..సభలో గొంతు నొక్కిన సమస్యలపై ప్రజ క్షేత్రంలో ప్రభుత్వంపై ఉద్యమం చేస్తాం .సభలో బి ఆర్ ఎస్, కాంగ్రెస్ ములాఖాత్ అయ్యాయి .బి ఆర్ ఎస్ ను కాపాడుకునేందుకే కాళేశ్వరంపై మొత్తం మీద సీబీఐ ఎంక్వైరీ ఇవ్వలేదు. కాంగ్రెస్ కు అహంకారం కనిపిస్తుంది .అహంకారం చూపిన బి ఆర్ ఎస్ గతి ఏమైందో ఆలోచించాలి.

# జైనూర్లో ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ముందడుగు

## –షెల్టర్ హోమ్ ఏర్పాటుకు ప్రయత్నాలు



జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, మార్చ్ 31:
ట్రాన్స్‌జెండర్ సమాజానికి గౌరవప్రదమైన జీవితం కల్పించాలనే లక్ష్యంతో ఆదివాసి మిత్ర వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో మంగళవారం జైనూర్ మండల కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు.సంస్థ అధ్యక్షుడు ఆడ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ, ట్రాన్స్‌జెండర్ల కోసం జైనూర్ మండలంలో ప్రత్యేకంగా షెల్టర్ హోమ్ ఏర్పాటు చేయడానికి కృషి జరుగుతోందని తెలిపారు. ఇది వారి భద్రత,నివాసం మరియు జీవనోపాధికి తోడ్పడే ముఖ్యమైన అడుగని పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, స్వయం ఉపాధి శిక్షణలు, ఆర్థిక సహాయం వంటి అవకాశాలపై విపులంగా వివరించారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని ట్రాన్స్‌జెండర్లు ఆత్మ నిర్భరంగా ఎదగాలని పిలుపునిచ్చారు.సమాజంలో ట్రాన్స్‌జెండర్లకు గౌరవ ప్రదమైన స్థానం కల్పించడం, వారికి మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు అందించడం అత్యంత అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు వారి సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్,సిర్పూర్ యు, లింగాపూర్ మండలాలకు చెందిన ట్రాన్స్‌జెండర్లు సభ్యులు పాల్గొని తమ సమస్యలను వెల్లడించారు.

# సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా

# – ఇది కేవలం బిజెపిలోనే సాధ్యం!!



మహబూబ్‌నగర్. మార్చి 31(ప్రజాదర్బార్):– ఒక సామాన్య "ఛాయ్ వాలా" దేశానికి ప్రధానమంత్రి కాగలరన్నా నానుడిని నిజాం చేసిన పార్టీ బీజేపీ పార్టీ తోనే సాధ్యం. ఒక సామాన్య బూత్ స్థాయి కార్యకర్త నేడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎదగాలన్నా.. అది కేవలం మన భారతీయ జనతా పార్టీలో మాత్రమే సాధ్యం. దానికి ప్రత్యక్ష నిదర్శనం మన ప్రియతమ నాయకులు, మండల యువ కిశోరం శంకర్ నాయక్ నేడు సల్కర్ పేటలోని మండల పార్టీ కార్యాలయంలో, మండల అధ్యక్షులు కె విజయ్ కుమార్ రెడ్డి. అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన మన మండల యువ నాయకులు శంకర్ నాయక్. వనపర్తి జిల్లా ఇన్చార్జ్,సీనియర్ నాయకులు గిరిమోని శీనన్న మరియు మండలంలోని భాజపా నాయకులందరూ కలిసి ఘన సన్మానించారు. భారతీయ జనతా పార్టీ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు, అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా నిలిచే ఒక కుటుంబం..!!ఈ కార్యక్రమంలో... మండల ప్రధాన కార్యదర్శులు కుడుముల రాజు, గడ్డమీది మల్కయ్య,మాజీ ప్రధాన కార్యదర్శి నరహరి రెడ్డి, సల్కర్ పేట్ గ్రామ సర్పంచ్ హేమలత పవన్ కుమార్, గిరమొని అంజయ్య సార్,మండల ఉపాధ్యక్షులు కావలి నరసింహులు, కోశాధికారి శ్రీనివాసులు,వివిధ మోర్చాలా అధ్యక్షులు వైయస్ కిష్టారెడ్డి, బండారి రఘు,సంతోష్ నాయక్, వార్డు మెంబర్లు ఏ నవీన్ కుమార్ రెడ్డి, పుల్లారి నవీన్ కుమార్,మండల నాయకులు టైలర్ వెంకట పటేల్,గోపాల్ గణేష్ గౌడ్, తిరుపతి రెడ్డి మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంతోనే పల్లెల ప్రగతి



నెక్కొండ(ప్రజాదర్బార్)మార్చి31: మండలంలోని పత్తిపాక పంచాయతీ లావుడ్యా తండాలో ఐదు లక్షల ఉపాధి హామీ నిధులతో చేపట్టనున్న పక్కా రహదారి పనులకు పార్టీ ప్రతినిధి సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, విక్రయ కమిటీ అధ్యక్షుడు రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ శంకుస్థాపన చేశారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వం తోనే గ్రామాల్లో అభివృద్ధి వేగవంతమవుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు లావుడ్యా తిరుమల్, పత్తిపాక సర్పంచ్ లావుడియా సామ్యా నాయక్, ఉప సర్పంచ్ పసునూటి యాకయ్య, నెక్కొండ పట్టణ అధ్యక్షుడు ఇదునూరి సాయికృష్ణ, పాలకమండలి సభ్యుడు రావుల మహిపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉసిల్లపాటి రాజు, వార్డు సభ్యులు లావుడ్యా తరుణ్ నాయక్, లావుడ్యా కవిత మహేందర్, బాధవత్ సునీల్, రాయపురం ప్రేమలత అశోక్, మాజీ వార్డు సభ్యుడు బొల్లెబోయిన సురేష్, లావుడ్యా రమేష్, విద్యార్థి విభాగం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు బోడ శ్రీకాంత్, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్, దొమ్మడి నారాయణ, పసునూరి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాల చెల్లింపుపై

# మిషన్ భగీరథ కార్మికుల నిరవధిక సమ్మె హెచ్చరిక



పెంచికల్ పేట్, ప్రజాదర్బార్: జిల్లాలో పనిచేస్తున్న సుమారు 600 మంది మిషన్ భగీరథ కార్మికులు తమకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే నేటి నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పెంచికల్ పేట్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాజేష్‌కు కార్మికులు వినతిపత్రం అందజేశారు. వేతనాలు ఆలస్యమవడంతో కుటుంబాలను పోషించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో తైదల పెంటయ్య, సురేందర్, మల్లేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం లో పాల్గొన్న సభ్యులు



పెద్దమందడి మార్చి 31 ( ప్రజా దర్బార్ ) : పెద్దమందడి మండల పరిధిలోని మణిగిల్ల గ్రామంలో మంగళవారం నాడు ప్రతి నెల నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఎమ్మార్వో పాండు నాయక్ సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మండల అధికారులతో పాటు జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిన్నమ్మ థామస్ వెంకట్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పౌరుల హక్కుల గురించి ప్రతి నెల ఒక గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామ ప్రజలతో నిర్వహిస్తామని ఎమ్మార్వో పాండు నాయక్ తెలిపారు. సర్పంచ్ పి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నవ సమాజంలో కుల వ్యవస్థ పైన ఇంకా అక్కడక్కడ జరుగుతున్న సంఘటనలపై తీవ్రంగా ఖండిస్తూ మానవులంతా సమానమే పుట్టిన తర్వాతనే కులం పేరుతో పిలుస్తూ నేడు సమాజం అభివృద్ధి చెందుతున్న తరుణంలో చాలా మటుకు ఇలాంటి సంఘటనలు మా గ్రామంలో జరగటం లేదని ఎక్కువగా చదువురాని మారుమూల ప్రాంతాలలో ఇలాంటి సంఘటనలు జరగవచ్చు చదువుకు ప్రాధాన్యత ఇచ్చి అందర్నీ అక్షరాశులను చేస్తే కొంతవరకు అరికట్టవచ్చు అని ఆయన చెప్పారు. చిన్నమ్మ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక నిధులు కేటాయించి ఆర్థిక అభివృద్ధి కోసం కొంతవరకు చట్టాలను కూడ ప్రభుత్వం వారికి అండగా ఉండి కార్యక్రమాలు చేపట్టిన దురదృష్టవశాత్తు అక్కడ వారిపై కొన్ని సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఈ మధ్యకాలంలోనే మన రాష్ట్రంలో ఒక గ్రామ సర్పంచ్ ని శ్రీరాముల వారి ఉత్సవాల నుండి బయటకు పంపించటం వారి పైన చర్యలు తీసుకోవాలని కేసులు పెట్టే అంశాలను మనకు బాధ కలిగిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. అందుకోసం ప్రతి గ్రామంలో ప్రత్యేకంగా విద్య తప్పనిసరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలని వారి పట్ల పలు జాగ్రత్తలు తీసుకుంటూ ఉన్నత విద్యా స్థానాలను పెంపొందించుటకు కృషి చేయాలని ఆమె తెలిపారు. వెంకట్ గౌడ్ మాట్లాడుతూ పెద్దమందడి మండల పరిధిలో చేదురు మాధురు సంఘటనలు జరుగుతున్న గట్ల ఖానాపూర్, మద్దిగట్ల, చిన్న చిన్న సంఘటనలు అయినా అవి చట్టపరిధిలో ఉన్న వాటిని ఇంకా చదువు రానివారు సమాజం తెలియని వారు ఇలాంటి కార్యక్రమాలకు పాలు పడుతున్నారని కొన్ని మాటల సందర్భంలో ఇలాంటి సంఘటనలు పెద్ద ఘర్షణలకు అవకాశం కల్పిస్తాయని అలాంటి వాటిని దూరం చేయుటకు మనందరం కూడా తమ అందరి బాధ్యతను తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామస్థాయి అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో

# బిల్లులు పడేవిధంగా అధికారులు కృషి చేయాలి



వనపర్తి మార్చి 31 ( ప్రజా దర్బార్) :
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు పడేవిధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆత్మకూరు మండలంలోని బాల కిష్టాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు సకాలంలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.

లబ్ధిదారుల ఖాతాల్లో నిర్మాణ బిల్లులు సమయానికి జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలోని అన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆత్మకూరు పట్టణంలోని ఉచిత డయాలిసిస్ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ముందుగా దూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స పొందాల్సి వచ్చేదని, ప్రస్తుతం స్థానికంగా డయాలిసిస్ సౌకర్యం అందుబాటులో ఉండటం చాలా సౌకర్యంగా మారిందని రోగులు కలెక్టర్ కు తెలియజేశారు. రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా మరుగుదొడ్డి (టాయిలెట్) సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ పీడీ విఠోబా, తహసిల్దార్ జె కే మోహన్, ఎంపీడీవో, ఆర్ఎంఓ డాక్టర్ చైతన్య గౌడ్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది

## – మంత్రి జూపల్లి కృష్ణారావు




హైదరాబాద్ , ప్రజా దర్బార్ :
నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తోంద నీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఏపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ శ్రీశైలం రిజర్వాయర్ లో కనిష్ట నీటి మట్టం స్థాయి 834 అడుగుల ( 254.2 మీటర్లు) కు చేరుకున్నప్పుడుశ్రీశైలం జలాశయం వద్ద విద్యుత్ ఉత్పత్తి చేయకూడదనే నిబంధన ఉంది. తెలంగాణ సాగు, తాగునీటి అవసరాలు పట్టించుకోకుండా ఏపీ సర్కార్ అక్రమంగా, అన్యాయంగా నీటిని తోడేస్తున్నారు. ఈ అంశంపై ఎన్ని సార్లు విన్నవించినా ఏపీ సర్కార్ పట్టించుకోలేదు .అందుకే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతాంగం, అదే విధంగా కృష్ణా పరివాహక ప్రాంత జిల్లా ప్రజల ప్రయోజనాల కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజాప్రతినిధులం శ్రీశైలం వద్ద వంటావార్పు కార్యక్రమానికి పిలుపునిచ్చాం .మా హెచ్చరికలతో ఏపీ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తిని నిలిపేసింది .ప్రజాప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ, ఈ ప్రాంత ప్రజాప్రతినిధులకు తెలంగాణ ప్రజల ప్రయోజనాలే ముఖ్యం.

తెలంగాణకు దక్కాల్సిన నీటి కేటాయింపుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ – ప్రజాప్రతినిధులం సిద్ధంగా ఉన్నాం. పాలమూరు జిల్లాకు నష్టం జరిగితే– రైతు పక్షాన ప్రభుత్వం పోరాడుతుంది అని ఏపీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఇలాంటివి పునరావృతం అయితే చూస్తూ ఊరుకొనేది లేదు .

ఏపీ ప్రభుత్వం భవిష్యత్ లో ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరిస్తున్నాం .ఇలాంటి వాటికి ఒడిగడితే తెలంగాణ ప్రజా ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు .సమాఖ్య రాష్ట్రంలో ఇలాగే వ్యవహరిస్తే ఆందోళన చేపట్టాం. హై కోర్టునాశ్రయించాం. అప్పుడు – ఇప్పుడు మా రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం. మీడియా సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ

# మృతి చెందిన తాటిచెట్టి వడ్ల విమల



బిబిపేట (మార్చ్ 31 ప్రజా దర్బార్ )
బిబిపేట మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన తాటిచెట్టి వడ్ల లక్ష్మీనారాయణ భార్య తాటిచెట్టి వడ్ల విమల నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడంతో వీరి బీద పరిస్థితిని గ్రామస్తులు దోమకొండ మాజీ జెడ్పిటిసి గంద్ర మధుసూదన్ రావు కు తెలపడంతో వారు వెంబడే స్పందించి ఆ యొక్క పేద కుటుంబానికి 2000/– రూపాయలు అంత్యక్రియల ఖర్చు నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది వీరి సహాయాన్ని అందుకున్న ఈ పేద కుటుంబం మాజీ జెడ్పిటిసి గంద్ర మధుసూదన్ రావు కు వారు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు మరియు సభ్యులు గ్రామ పెద్దలు అందరూ పాల్గొనడం జరిగింది

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com